## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 సంచిక : 129 ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి పేజిలు : 08, వెల రూ. 2రూ/ ఆదివారం - 08 - డిసెంబర్- 2024


## జుబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో కలిసిన దిల్ రాజు




- టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా నియమితులైన దిల్ రాజు
- సీఎంకు కృతజ్ఞతలు
- సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన దిల్ రాజు... తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాలీవుడ్ సినీ నిర్మాత దిల్ రాజు కలిశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల రేవంత్ రెడ్డి నివాసంలో కలిశారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దిల్ రాజును ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన దిల్ రాజు... తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన సోదరుడు శిరీష్‌తో కలిసి దిల్ రాజు తెలంగాణ సీఎం నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా సినిమా పరిశ్రమ అభివృద్ధి గురించి వారి మధ్య చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి... దిల్ రాజుకు శాలువా కప్పి అభినందించారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దిల్ రాజును నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. 2003లో దిల్ సినిమాకు దిల్ రాజు తొలిసారి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా ఘన విజయం సాధించడంతో ఆయన పేరు దిల్ రాజుగా మారింది. ప్రస్తుతం ఆయన మూడు సినిమాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్..



- బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు ప్రకటించింది.
- వరుసగా మూడు రోజుల పాటు వర్షాలు పడుతాయని ఐడీఎం
- తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

ఢిల్లీ: ఫెంగల్ తుపాను ప్రభావం తగ్గక ముందే.. భారత వాతావరణ కేంద్రం షాకింగ్ ప్రకటన విడుదల చేసింది.

## నా చిన్నప్పుడు అలా ఉండేది..

### మంత్రి నారా లోకేష్ ఆసక్తికర విషయాలు

- పాఠశాల ఆవరణలో విద్యార్థులతో చంద్రబాబు, లోకేష్ మాట్లాడారు.
- "మా అమ్మ మా స్కూలు టీచర్ పేరెంట్స్ మీటింగ్‌కు వస్తే నాన్న రాష్ట్రానికే మాష్టారుగా ఉన్నారు.
- పిల్లలను పిడుగుల్లా తయారు చేస్తాం. అమ్మాయి, అబ్బాయి ఇద్దరిని సమంగా చూడాలి.
- అన్ని పాఠశాలలను 4 స్టార్ రేటింగ్ తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాం.



బాపట్ల: ఏపీ దేశానికి ఆదర్శంగా నిలవాలని మంత్రి నారా లోకేష్ తెలిపారు. తన చిన్ననాటి పాఠశాల రోజులు ఇప్పుడు గుర్తుకు వచ్చాయని అన్నారు. బాపట్ల మున్సిపల్ పాఠశాలలో ఇవాళ(శనివారం) పేరెంట్స్-టీచర్స్ సమావేశం జరిగింది. బాపట్లలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో చంద్రబాబు, లోకేష్ మాట్లాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో చంద్రబాబు, లోకేష్ ముఖాముఖి నిర్వహించారు.

### పాఠశాలలకు రేటింగ్స్..

"మా అమ్మ మా స్కూలు టీచర్ పేరెంట్స్ మీటింగ్‌కు వస్తే నాన్న రాష్ట్రానికే మాష్టారుగా ఉన్నారు. ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఏపీలో పీటీఎం ఏర్పాటు చేశాం. పిల్లలు ఎక్కడ వెనుకబడి ఉన్నారు, ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులు, టీచర్స్ సమీక్షించాలని అన్నారు. పాఠశాలలకు రేటింగ్స్ ఇచ్చాం. ప్రొగ్రెస్ కార్డుతో పాటు

## టీడీపీలో చేరుతున్నా: వాసిరెడ్డి పద్మ

ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన వాసిరెడ్డి పద్మ

టీడీపీ ఎంపీ కేశినేని చిన్నిని కలిసిన వైనం

వారం రోజుల్లో టీడీపీలో చేరుతానని వెల్లడి




ఏపీ మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ వైసీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె సంచలన ప్రకటన చేశారు. మరో వారం రోజుల్లో తాను టీడీపీలో చేరుతున్నానని చెప్పారు. విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని చిన్నిని ఈరోజు వాసిరెడ్డి పద్మ కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. వాస్తవానికి ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పొందినప్పటి నుంచే ఆ పార్టీకి వాసిరెడ్డి పద్మ దూరంగా ఉంటూ వచ్చారు. ఆ తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేశారు.

## కడపలో ఇంత సమస్య ఉందని అనుకోలేదు.



కడపలో పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను కలిసి అనంతరం మాట్లాడుతూ కీలక వ్యాఖ్యాలు చేశారు. 'రాయలసీమ అంటే చదువుల నేల. ఒకప్పుడు రాయలసీమలో అత్యధికంగా లైబ్రరీలు ఉండేవి. ఎంతోమంది మహానుభావులు రాయలసీమ నుంచి వచ్చారు. అలాంటి రాయలసీమకు పునర్ వైభవం రావాలి' అని అన్నారు. 2014-19 మధ్య ఉద్దానం సమస్యను బయటకు తీసుకొచ్చినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు రూ. 61 కోట్లతో ఉద్దానం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. కడప ప్రాంతం నుంచి ఇద్దరు సీఎంలు అయ్యారు కనుక ఈ ప్రాంతంలో ఇక సమస్యలు తీరిపోయి ఉంటాయనుకున్నానని అయితే, కడపలో ఇంత నీటి సమస్య ఉందని అనుకోలేదని పవన్ పేర్కొన్నారు.

## మోదీని చంపుతామంటూ ముంబై పోలీసులకు బెదిరింపు మెసేజ్



- మెసేజ్ పంపిన వ్యక్తి మానసిక స్థిమితం కోల్పోవడం కానీ, మద్యం తాగిన మైకంలో కానీ ఉండవచ్చని అనుమానిస్తున్నారు.
- గతంలోనూ ఇలాంటి బెదిరింపు మెసేజ్‌లు రావడం, అవి ఉత్తవేనని తేలడం జరిగింది.

ముంబై: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని చంపుతామంటూ ముంబై పోలీసులకు శనివారంనాడు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి ఫోన్ కాల్ వచ్చినట్టు గుర్తించామని, నిందితుడిని పట్టుకునేందుకు పోలీసు బృందాన్ని వెంటనే అక్కడికి పంపామని అధికారులు తెలిపారు.

## నెల్లూరులో మెగా పీటీఎం.. పాల్గొన్న కోటంరెడ్డి



కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

పిల్లలు, టీచర్లు, తల్లిదండ్రులని ఒక దగ్గర కలిపిన లోకేష్ నిర్ణయం అద్భుతమన్నారు.

నెల్లూరు, డిసెంబర్ 7: నగరంలోని కేవిఆర్ ప్రభుత్వ పాఠశాలలో

## ఇంగ్లండ్ సంచలన ప్రపంచ రికార్డు..

### 147 ఏళ్ల చరిత్రలో ఇదే తొలిసారి



టెస్టు క్రికెట్‌లో 5 లక్షల పరుగులు సాధించిన తొలి జట్టుగా అవతరణ

4.28 లక్షల పరుగులతో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియా

భారీ వ్యత్యాసంతో మూడవ స్థానంలో ఉన్న టీమిండియా

## గంజాయి, డ్రగ్స్‌పై ఫోకస్ పెట్టాలి..



డ్రగ్స్‌కు అలవాటు పడకుండా పోలీస్‌లు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

ఖమ్మం: విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా పోలీస్‌లు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## ఈగల్ వ్యవస్థపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు



- ఈగల్ వ్యవస్థను తీసుకువచ్చి గంజాయి వినియోగాన్ని పూర్తిగా నివారిస్తామని
- బాపట్లలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు.
- తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో చంద్రబాబు, లోకేష్ ముఖాముఖి
- డ్రగ్స్ బారిన పడి జీవితాలను పాడు చేసుకోవద్దని అన్నారు.
- ఒకసారి డ్రగ్స్ వ్యసనంలో పడితే తిరిగి మామూలు మనిషి కావడం కష్టమన్నారు.

బాపట్ల జిల్లా: ఈగల్ వ్యవస్థపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈగల్ వ్యవస్థను తీసుకువచ్చి గంజాయి వినియోగాన్ని పూర్తిగా నివారిస్తామని తెలిపారు. బాపట్ల మున్సిపల్ పాఠశాలలో ఇవాళ(శనివారం) పేరెంట్స్-టీచర్స్ సమావేశం జరిగింది. బాపట్లలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో చంద్రబాబు, లోకేష్ మాట్లాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో చంద్రబాబు, లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఎలక్ట్రానిక్ డివైసెస్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చాలా మంది తయారయ్యారని వారి చర్యలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాయమాటలతో స్నేహం పేరుతో జీవితాలు నాశనం చేసే స్థాయికు వారు వచ్చారన్నారు. టెక్నాలజీతో మంచితో పాటు చెడు ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. 24 గంటలపాటు ఫోన్ చూడటం వ్యసనం.. అదొక బలహీనత అని చెప్పారు. టీచర్లు, తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలను పాడు చేసుకోవద్దని అన్నారు. ఒకసారి డ్రగ్స్ వ్యసనంలో పడితే తిరిగి మామూలు మనిషి కావడం కష్టమన్నారు.

## రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని సీఎంకు విన్నపం



కాకినాడ సెజ్ కోసం బీసీ వర్గాలు 10 వేల ఎకరాల భూమి కోల్పోయాయన్న యనమల

బిగ్ షాట్ ల నుంచి బీసీ రైతులు, మత్స్యకారులను రక్షించాలన్న యనమల

కాకినాడ సెజ్ లో మత్స్యకారులు, చిన్న రైతుల నుంచి తక్కువ ధరకు భూములు కొన్న పెద్ద కంపెనీలు లాభపడ్డాయని యనమల అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన లేఖ రాశారు.

## ఆ కార్యక్రమానికి కేసీఆర్‌ను ఆహ్వానించిన మంత్రి పొన్నం..



ఈనెల 9న సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పొన్నం మర్యాదపూర్వకంగా కలిశారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నేపథ్యంలో ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను నేతలు నెమరు వేసుకున్నారు.

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈనెల 9న సచివాలయ ఆవరణలో

## నా చిన్నప్పుడు అలా ఉండేది..
# మంత్రి నారా లోకేష్ ఆసక్తికర విషయాలు

మొదటి పేజి తరువాయి

గతంలోనే స్మార్ట్ క్లాసెస్ తీసుకువచ్చాం. దారి తప్పిన విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నాం. గతంలో పార్టీ రంగులు, రాజకీయ నాయకుల ఫొటోలు ఉండేవి. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. 16300 టీచర్ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేస్తాం. పిల్లలను పిడుగుల్లా తయారు చేస్తాం. అమ్మాయి, అబ్బాయి ఇద్దరిని సమంగా చూడాలి. డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయబోతున్నాం. .ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు సూచనలతో నైతిక విలువలపై పాఠాలు తయారు చేయబోతున్నాం. డ్రగ్స్ , గంజాయి వల్ల ఒక తరం నాశనమైంది. ఈగల్ పేరుతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశాం. అన్ని పాఠశాలలను 4 స్టార్ రేటింగ్ తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాం. ఉపాధ్యాయులు, టీచర్స్ సహకారం కావాలి" అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# టీడీపీలో చేరుతున్నా: వాసిరెడ్డి పద్మ

మొదటి పేజి తరువాయి

రాజీనామా చేసిన సందర్భంగా వైసీపీ అధినేత జగన్ పై ఆమె తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్టీ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కార్యకర్తలను జగన్ పట్టించుకోలేదని... గుడ్ బుక్ పేరుతో కార్యకర్తలను మరోసారి మోసం చేసేందుకు యత్నిస్తున్నారని ఆమె మండిపడ్డారు. పార్టీని నడిపించడంలో, పాలన చేయడంలో జగన్ కు బాధ్యత లేదని విమర్శించారు.

# రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని సీఎంకు విన్నపం

మొదటి పేజి తరువాయి

తక్కువ ధరకు సెజ్ లో భూమిని కొనుగోలు చేసిన కేవీ రావు... దాన్ని వందల కోట్లకు జీఎంఆర్ సంస్థలకు అమ్మారని చెప్పారు. ఆ తర్వాత జగన్ బినామీ అయిన అరబిందో సంస్థకు దాదాపు రూ.4 వేల కోట్లకు విక్రయించారని తెలిపారు. రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని కోరారు. కాకినాడ పోర్టు ద్వారా దివీస్ సంస్థ కూడా లబ్ధి పొందిందని చెప్పారు. సెజ్ కోసం బీసీ వర్గాలు దాదాపు 10 వేల ఎకరాల భూమి కోల్పోయాయని యనమల తెలిపారు. తక్కువ ధరకు బలవంతంగా భూములు కొనుగోలు చేసింది వైసీపీ నేతలే అని యనమల అన్నారు. రైతులను మోసం చేసిన వారిలో వైసీపీ ప్రభుత్వంలోని మంత్రి, స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారని చెప్పారు. దీనిపై విచారణ జరిపించి ఆ భూములను అసలు రైతులకు ఇప్పించాలని కోరారు. బిగ్ షాట్ ల నుంచి బీసీ రైతులు, మత్స్యకారులను రక్షించాలని... అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం ఉంటుందని చెప్పారు.

# ఈగల్ వ్యవస్థపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి

ఆ వ్యసనం సర్వనాశనం చేస్తుందని హెచ్చరించారు. గంజాయి కూరగాయల్లా ఇంటి దగ్గరే పండించే స్థాయికి వచ్చారని సీఎం చంద్రబాబు చెప్పారు.

### బాపట్ల సభలో చంద్రబాబు మౌనం

బాపట్ల సభలో చంద్రబాబు కొద్దిసేపు మౌనం పాటించారు. దీని వెనుక గొప్ప సంస్కారం ఉంది. బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరుగుతుంది. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ విద్యార్థి ప్రసంగించాడు.. ఆ విద్యార్థితో సీఎం మాట్లాడటం ప్రారంభించారు. ఇంతలో మసీదులో నుంచి నమాజ్ ప్రారంభమైంది. వెంటనే సీఎం చంద్రబాబు మౌనం పాటించారు.. అందరూ నిశ్శబ్దంగా ఉండాలని సూచించారు. నమాజ్ ముగిసిన వెంటనే.. మళ్లీ సీఎం చంద్రబాబు ప్రసంగం ప్రారంభమైంది. మత సంప్రదాయాలను, ధార్మిక ప్రార్థనలను గౌరవించే సీఎం చంద్రబాబు గొప్ప సంస్కారానికి ఈ సంఘటన ఓ ఉదాహరణ అని అక్కడున్న వారు మాట్లాడుకున్నారు.

# అది నిరూపిస్తే.. ఢిల్లీ నడిబజార్‌లో క్షమాపణ చెబుతా..

నల్గొండ కాంగ్రెస్ విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీకి సవాల్ విసిరారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తాము ఇచ్చిన ఉద్యోగాలు ఎక్కడైనా ఇస్తే.. ఢిల్లీ నడిబజార్ లో వచ్చి క్షమాపణ చెబుతానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలోనే మొదటి ఏడాదిలో 55వేల 143 ఉద్యోగాలు ఇచ్చింది ఒక్క తెలంగాణలోనేనని అన్నారు. ఈ క్రమంలోనే మా అడ్డాకు వచ్చి అడ్డగోలుగా మాట్లాడొద్దని కేంద్ర మంత్రి నడ్డాను హెచ్చరించారు. ఏడాదిలో 21కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర మా కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఒక్క నల్గొండ జిల్లాలోనే 2004 కోట్ల రుణమాఫీ జరిగిందని.. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్ పార్టీదేనని చెప్పుకొచ్చారు. 24గంటల కరెంట్ ఇచ్చి 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు తెలిపారు. రోజు 18గంటలు పనిచేస్తున్నామని.. అయితే, సోషల్ మీడియాలో అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 16వేల మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో కేసీఆర్ 7లక్షల కోట్ల అప్పు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము నెలకు 6500కోట్లు వడ్డీ కడుతున్నామని అన్నారు. సంక్రాంతి తర్వాత ఖచ్చితంగా రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. సన్నాలే పండించండి.. 500 బోనస్ ఇస్తాం.. చివరి గింజ వరకు కొంటాం అని వ్యాఖ్యానించారు. రేషన్ దుకాణాల్లో, హాస్టల్ విద్యార్థులకు మీరు పండించిన సన్నాలతోనే అన్నం పెడతామని అన్నారు. నల్గొండకు 400కోట్లతో రింగ్ రోడ్డు, 35వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు, 50వేల ఎకరాల్లో కొత్త నగరాన్ని నిర్మిస్తామని వెల్లడించారు.

### మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం..

మూసీ కాలుష్యాన్ని ప్రక్షాళన చేసి తీరుతామంటే బీ ఆర్ ఎస్ అడ్డుపడుతోందని వివరించారు. మూసీ అడ్డుకునే ఏక లింగాన్ని మూసీలో ముంచండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటల నల్గొండ జిల్లా ప్రజలే మూసీ ప్రక్షాళనకు అడ్డువచ్చే వారిని చూసుకోవాలి అంటూ హాట్ కామెంట్స్ చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామంటూ.. పునరుజ్జీవనం చేసి గోదావరి జలాలు ఇస్తామని అన్నారు. కేసీఆర్ మూసీ ప్రక్షాళన వద్దంటే బీ ఆర్ ఎస్ పార్టీ ఉండదని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.

### ప్రతిపక్ష హెూదా పోషించాడా?..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష హెూదా పోషించాడా? నలభై ఏళ్ల ప్రజా పాలనలో ఉన్న కేసీఆర్ ప్రతిపక్ష హెూదా సీటు ఖాళీగా ఉంచుతారా? మా నాయకులు... మేము ఓడినా ప్రజల్లో ఉన్నామన్నారు. కేసీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలి.. ఎందుకు బయటికి రావడం లేదు? అభివృద్ధి పనులు అడ్డుకునేలా గాలి బ్యాచ్ ను వదిలి ఏం మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు.

# అబద్ధాలతో అధికారంలోకి.. కాంగ్రెస్‌పై నడ్డా ఫైర్..




హైదరాబాద్, డిసెంబర్ 07: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. శనివారం నాడు సరూర్‌నగర్‌లోని బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందన్నారు. ప్రజల వికాసానికి బీజేపీ పని చేస్తుందని చెప్పారు నడ్డా. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్న నడ్డా.. లోక్‌సభ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. విపక్షాలన్నీ ఏకమైనప్పటికీ మూడోసారి మోదీని గెలిపించారన్నారు. 70 ఏళ్లుగా ప్రభుత్వ వ్యతిరేకత గురించి వింటూ వచ్చామని.. మోదీ పాలనపై మాత్రం ఇంత వరకూ ఆ మాట లేదని నడ్డా చెప్పుకొచ్చారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అన్నారు. ఎన్నికలు ఎక్కడ జరిగినా బీజేపీ గెలుస్తోందన్నారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అన్నారు నడ్డా. ఎన్నికలు ఎక్కడ జరిగినా బీజేపీ గెలుస్తోందన్నారు. బీజేపీ ఒంటరిగా 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని గుర్తు చేశారు. బీజేపీతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలవలేదన్నారు. ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందని నడ్డా ఎద్దేవా చేశారు. ఇతర పార్టీల బలహీనతలే కాంగ్రెస్ బలం అని అన్నారు. అబద్ధపు హామీలతో కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

### సీఎం రేవంత్‌పై షాకింగ్ కామెంట్స్..

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌పై జేపీ నడ్డా సంచలన కామెంట్స్ చేశారు. 'రేవంత్ గుర్తుపెట్టుకో.. కాంగ్రెస్ ఒక పరాన్నజీవి' అని వ్యాఖ్యానించారు. హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఏడాదిగా ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తూనే ఉందని విమర్శించారాయన. ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న ఏడాదికి రూ. 12 వేలు ఏమయ్యాయని జేపీ నడ్డా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. మాయలఫకీర్‌లా డ్రామాలాడుతున్నారంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రైతు భరోసా, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారని.. అవి ఎటుపోయాయని ప్రశ్నించారు కేంద్ర మంత్రి. విద్యా భరోసా ఏది.. మహిళలకు రూ. 2,500 ఇస్తామన్నారు అది ఏది.. కళ్యాణలక్ష్మి ద్వారా రూ. లక్ష, తులం బంగారం అన్నారు.. అది ఎక్కడికి పోయింది.. అని కాంగ్రెస్ సర్కార్‌ను జేపీ నడ్డా నిలదీశారు.

# ఆ కార్యక్రమానికి కేసీఆర్‌ను ఆహ్వానించిన మంత్రి పొన్నం..

మొదటి పేజి తరువాయి




ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానం అందజేశారు. ముందుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు మంత్రి పొన్నం బృందం చేరుకుంది. వారికి మాజీ ఎంపీ జోగినపల్లి సంతోశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పొన్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆహ్వాన పత్రిక అందజేసి ఈనెల 9న జరిగే కార్యక్రమానికి తప్పకుండా రావాలంటూ పిలిచారు. అనంతరం తన నివాసానికి వచ్చిన పొన్నం బృందానికి కేసీఆర్ ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నేపథ్యంలో ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను నేతలు నెమరు వేసుకున్నారు. అయితే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కేసీఆర్ వస్తారా లేదా? అనే దానిపై ఇప్పుడు సస్పెన్స్ నెలకొంది.

### హైకోర్టులో పిటిషన్..

కాగా, తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ వేడుకకు అధికారులు ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. విగ్రహానికి సంబంధించిన నమూనాను సైతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఆపాలంటూ రాష్ట్ర హైకోర్టులో పిల్ దాఖలైంది. విగ్రహ ఏర్పాటును అడ్డుకోవాలంటూ హైకోర్టును తెలంగాణ తొలి బీసీ కమిషన్ సభ్యుడు జూలూరి గౌరీశంకర్ ఆశ్రయించారు. ఈనెల 9న జరిగే కార్యక్రమాన్ని నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు.

### విమలక్క ఏం అన్నారంటే..

మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ఇంత పెద్దఎత్తున చర్చ అవసరమా? అంటూ ప్రజా గాయకురాలు విమలక్క ప్రశ్నించారు. తెలంగాణ తల్లిపై చర్చ జరగడం చాలా బాధగా ఉందని ఆమె అన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూనే ఉన్నామని, మారిన ప్రభుత్వం ప్రజల కోసం ఆలోచించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగించడం లేదని విమలక్క అన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై ఇప్పటికే నిరసన మొదలైందని, ఎక్కడ విజయం సాధించారని విజయోత్సవాలు నిర్వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన పనితీరుపై సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు ఏంటి, ఇప్పుడు చేస్తున్నదేంటో ప్రభుత్వ పెద్దలు ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ కౌంటర్లు లేని తెలంగాణ కోసం పోరాడితే వరసగా ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయని విమలక్క ఆవేదన వ్యక్తం చేశారు.

# తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్..

మొదటి పేజి తరువాయి

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు ప్రకటించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వరుసగా మూడు రోజుల పాటు వర్షాలు పడుతాయని ఐడీఎం ప్రకటించింది. ఇప్పటికే ఫెంగల్ తుపాను ధాటికి తమిళనాడు అతలాకుతలం అయ్యింది. ఇప్పుడు మరో అల్పపీడనం అని ప్రకటించడంతో.. అక్కడి ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ఫెంగల్ ప్రభావం ఏపీ, తెలంగాణపై పెద్దగా లేకపోయినా.. తాజా అల్పపీడన ప్రభావం ఉంటుందని వాతావరణ కేంద్రం అధికారులు చెబుతున్నారు. వాతావరణ శాఖ అధికారుల ప్రకారం.. ఆగ్నేయ బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల్లో ఉపరితల ఆవర్తనం ఆవహించింది ఉంది. దీని కారణంగా దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ డిసెంబర్ 12వ తేదీ నాటికి వాయుగుండగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో.. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, యానాం భారీ ఈదురు గాలులు వీస్తాయి. అలాగే.. దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఆకాశం నల్లటి మేఘాలతో నిండిపోయింది. ఆయా చోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. శనివారం నాడు పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఇదిలాఉంటే.. రానున్న రెండు రోజుల్లో అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, పల్నాడు, ఎన్టీఆర్, ప్రకాశం, పశ్చిమ గోదావరి, నెల్లూరు, చిత్తూరు, జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

### తెలంగాణలోనూ భారీ వర్షాలు..

అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఇప్పటికే ఆయా జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. వాతావరణం చాలా చల్లగా ఉంది. హైదరాబాద్‌లో పలు చోట్ల చిరు జల్లులు కురిశాయి. రానున్న రెండు రోజుల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు చెప్పారు.

### భారీగా పెరిగిన చలి తీవ్రత..

తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత భారీగా పెరిగింది. వాతావరణం చల్లగా మారింది. ఆకాశం మేఘాలతో నిండిపోయింది. దక్షిణ, నైరుతి దిశగా వీస్తున్న గాలుల కారణంగా ఉష్ణోగ్రతలు మరింత కనిష్టానికి పడిపోతున్నాయి. తెలంగాణలో నిర్మల్, ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్ సహా మరికొన్ని జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. ఏపీలోనూ ఇదే పరిస్థితి ఉంది. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది.

# నెల్లూరులో మెగా పీటీఎం.. పాల్గొన్న కోటంరెడ్డి

మొదటి పేజి తరువాయి



మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిల్లలు, టీచర్లు, తల్లిదండ్రులని ఒక దగ్గర కలిపిన లోకేష్ నిర్ణయం అద్భుతమన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో కిందిస్థాయి నేతల నుంచి సీఎం వరకు అందరూ పాల్గొంటున్నారని తెలిపారు. "నేను తొలిసారి ఎమ్మెల్యే అయిన తరువాత ఈ కేవీఎన్ఆర్ స్కూల్‌ను దత్తత తీసుకున్నాను. స్కూల్‌కు ఎంపీ రూ.3లక్షలు డొనేట్ చేశారు" అని అన్నారు. ఈ ఏడాదిలో జరిగే పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

### ఈగల్ వ్యవస్థపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

### ఇది మంచి అవకాశం: ఎంపీ వేమిరెడ్డి

కేవీఎన్ఆర్ స్కూల్ పిల్లలు చదువులో పోటీపడి రాష్ట్ర వ్యాప్త గుర్తింపు తెచ్చుకున్నారని ఎంపీ వేమిరెడ్డి అన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ మెగా ఈవెంట్.. మంత్రి లోకేష్ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. పిల్లల చదువు వివరాలు తల్లిదండ్రులు, టీచర్స్‌ను అడిగి తెలుసుకునే అవకాశం కల్పించారన్నారు. "పిల్లలు బాగా చదువుకుంటే మీ కాళ్ల మీద మీరు నిలబడవచ్చు. బాగా చదువుకుంటే ఇతరుల మీద ఆధార పడాల్సిన అవసరం లేదు. పార్లమెంట్‌లో పక్కన ఎంపీలను చూసినప్పుడు సంతోషం లేదు. పిల్లల్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు పిల్లలని చదువులలో ప్రోత్సహించాలి. ప్రభుత్వ పాఠశాలలకు నేను చేయగలిగింది ఖచ్చితంగా చేస్తాను" అని ఎంపీ వేమిరెడ్డి స్పష్టం చేశారు.

### స్పోర్ట్స్‌పై ఆసక్తి పెంచండి: మంత్రి భరత్

కర్నూలు జిల్లాలో ఏ క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టెక్నాలజీ చాలా మారిపోయిందన్నారు. టెక్నాలజీకి అనుగుణంగా పిల్లలు ఎదగాలని.. వారికి తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. ఏఐ ద్వారా చాలా మార్పులు వచ్చాయన్నారు. విద్యార్థులు స్పోర్ట్స్‌పై ఆసక్తి పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే... సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో చర్చిస్తామన్నారు. పిల్లలు భవిష్యత్తు బాగుండాలని చాగంటి కోటేశ్వరరావుకు ప్రభుత్వం నామినేటెడ్ పదవి ఇచ్చారని తెలిపారు. డ్రగ్స్ పై సీఎం చంద్రబాబు చాలా సీరియస్‌గా చర్యలు చేపట్టారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# గంజాయి, డ్రగ్స్‌పై ఫోకస్ పెట్టాలి..

మొదటి పేజి తరువాయి



ఖమ్మం నగరంలో మామిళ్ళగూడెం, సారథి నగర్ కాలనీలను అనుసంధానం చేసే రైల్వే అండర్ మినీ బ్రిడ్జిని ఇవాళ(శనివారం) మంత్రి తుమ్మల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ....ఖమ్మం నగరంలో ట్రాఫిక్ కష్టాలు లేకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నపుడు అండర్ బ్రిడ్జిని తాను శాంక్షన్ చేశానని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నపుడు శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. ప్రజా పాలన ఏడాదిలో అర్.యుబీ ప్రారంభోత్సవం చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలో విశాలమైన రహదారులు, పార్కులు ఏర్పాటు చేశామని చెప్పారు. 500 ఎకరాలు ఉన్న వెలుగుమట్ల పార్క్‌ను ఖమ్మం నగరానికి పర్యాటక ప్రదేశంగా ల్యాండ్ మార్క్‌గా అభివృద్ధి చేశానని తెలిపారు. ఖమ్మం చరిత్ర తెలిపేలా ఖిల్లాపై రోప్‌వే ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెరుగుతున్న అర్బన్ పాపులేషన్‌కు తగ్గట్టుగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. ఖమ్మం నగరం పరిశుభ్రంగా విశాలమైన రహదారులు పచ్చదనంతో ఇతర నగరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. నాలాలు పూడ్చి అక్రమ కట్టడాలు నిర్మించడం వల్లే మున్నేరుకు వరద ముంపు గండం వచ్చిందని చెప్పారు. అడవులను కొట్టడం వల్లే కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. ఖమ్మం విప్లవాల పురిటిగడ్డ అన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో నైజాం రజాకార్లను తరిమి కొట్టిన జిల్లా ఖమ్మం జిల్లా అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తనకు మంత్రిగా అవకాశం ఇచ్చిన ఖమ్మం ప్రజలకు తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

### కామారెడ్డి జిల్లాను టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

కామారెడ్డి: నిజాంసాగర్ ప్రాజెక్టులో ఏడాది అంతా నీరు ఉంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నిజాంసాగర్ మండలం హసన్‌పల్లి శివారులో గల విద్యుదుత్పత్తి కేంద్రాన్ని మంత్రి జూపల్లి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... కామారెడ్డి జిల్లాను టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నిజాంసాగర్‌ను టూరిజం కేంద్రంగా ఏర్పాటు చేస్తూ త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జల విద్యుత్ కేంద్రంలో నిలిచిన విద్యుత్ ఉత్పత్తిని త్వరలో పునరుద్ధరిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

# మోదీని చంపుతామంటూ ముంబై పోలీసులకు బెదిరింపు మెసేజ్

మొదటి పేజి తరువాయి

'ఇస్కాన్' ఆలయానికి నిప్పు.. విగ్రహాలు ఆహుతి

అధికారుల కథనం ప్రకారం, ముంబై ట్రాఫిక్ పోలీసు హెల్ప్‌లైన్‌కు శనివారం ఉదయం వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ప్రధాని మోదీని టార్గెట్‌గా చేసుకుని ఇద్దరు ఐఎస్ఐ ఏజెంట్లు బాంబు పేలుడుకు పథకం వేసినట్టు ఆ మెసేజ్‌లో ఉంది. దీంతో అప్రమత్తమైన అధికారులు నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని అజ్మీర్‌కు పంపారు. మెసేజ్ పంపిన వ్యక్తి మానసిక స్థిమితం కోల్పోవడం కానీ, మద్యం తాగిన మైకంలో కానీ ఉండవచ్చని అనుమానిస్తున్నారు. భారతీయ న్యాయసంహితలోని సంబధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. ముంబై పోలీస్ హెల్ప్‌లైన్‌కు బాంబు బెదిరింపు మెసేజ్‌లు రావడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ ఇలాంటి బెదిరింపు మెసేజ్‌లు రావడం, అవి ఉత్తవేనని తేలడం జరిగింది.

### సల్మాన్‌కు బెదిరింపులు

కాగా, బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌ను చంపుతామంటూ 10 రోజుల క్రితం ముంబై ట్రాఫిక్ పోలీసులకు రెండు బెదిరింపు మెసేజ్‌లు వచ్చాయి. సల్మాన్ బతికుండాలంటే ఆయన రాజస్థాన్‌లోని బిష్ణోయ్ టెంపుల్‌కు వెళ్లి బిష్ణోయ్ కమ్యూనిటీకి క్షమాపణ చెప్పడం కానీ, రూ.5 కోట్లు చెల్లించడం కానీ చేయాలనే హెచ్చరిక సందేశం అందులో ఉంది. సల్మాన్ ఆ పని చేయకుంటే ఆయనను అంతమొందిస్తామని, బిష్ణోయ్ గ్యాంగ్ ఇప్పటికీ సజీవంగానే ఉందని కూడా తెలిపింది.

## ఇంగ్లండ్ సంచలన ప్రపంచ రికార్డు.. 147 ఏళ్ల చరిత్రలో ఇదే తొలిసారి

ఢిల్లీ: వెల్లింగ్‌టన్ వేదికగా ఆతిథ్య దేశం న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ అదరగొడుతోంది. సీనియర్ బ్యాటర్లు అద్భుతంగా రాణించడంతో పాటు బౌలర్లు కూడా సమష్టిగా ఆకట్టుకోవడంతో మ్యాచ్ రెండవ రోజు పూర్తయ్యే సమయానికే మ్యాచ్‌పై ఇంగ్లండ్ తిరుగులేని పట్టు సాధించింది. ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్‌లో 378/5 స్కోరు పటిష్ఠమైన స్థితిలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 280 పరుగులకు ఆలౌట్ అయింది. అయితే ఆతిథ్య జట్టు కేవలం 125 పరుగులకే కుప్పకూలింది. దీంతో రెండో ఇన్నింగ్స్‌తో కలుపుకొని ఇంగ్లాండ్ ఏకంగా 533 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. మూడవ రోజు కూడా కొన్ని పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసే అవకాశం ఉంది. దీంతో కివీస్ ముందు కొండంత లక్ష్యం ఉండడం ఖాయమైంది. ఇదిలావుంచితే.. రెండవ రోజైన శనివారం ఆట ముగిసే సమయానికి బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లండ్ జట్టు సరికొత్త రికార్డు నెలకొల్పింది. టెస్ట్ ఫార్మాట్ క్రికెట్‌లో మొత్తం 5 లక్షల పరుగులు చేసిన తొలి జట్టుగా అవతరించింది. 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఈ మైలురాయిని సాధించిన తొలి క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ కావడం విశేషం. ఇంగ్లండ్ జట్టుకు ఇది 1,082వ టెస్టు కావడం గమనార్హం. ఇక 4,28,868 పరుగులతో ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది. 2,78,751 టెస్ట్ పరుగులు సాధించిన భారత్ భారీ వ్యత్యాసంతో ఈ జాబితాలో మూడవ స్థానంలో కొనసాగుతోంది. కాగా వెల్లింగ్‌టన్ టెస్టు మ్యాచ్ రెండవ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ బ్యాటర్లు అదరగొట్టారు. నలుగురు బ్యాటర్లు 50కి పైగా స్కోర్లు సాధించారు. డకెట్ 92, జాకబ్ 96, హ్యారీ బ్రూక్ 55, జో రూట్ 73 (నాటౌట్) పరుగులు సాధించారు. రూట్‌తో పాటు బెన్‌స్టోక్స్ 35 పరుగులతో (నాటౌట్) క్రీజులో ఉన్నాడు. ఇక కివీస్ జట్టు 533 పరుగులకు పైగా లక్ష్యాన్ని సాధించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి. గత చరిత్రను పరిశీలిస్తే... నాలుగవ ఇన్నింగ్స్ లో అత్యధికంగా 274 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఆ జట్టు సాధించగలిగింది. 2003లో పాకిస్థాన్‌పై ఈ లక్ష్యాన్ని ఛేదించింది.



## క్రేజ్ వీల్స్ వినియోగం వల్ల రోడ్లకు నష్టం వాటిల్లుతుంది

### ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 7( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి నాట్లు వేసే సీజన్ నేపథ్యంలో ట్రాక్టర్ వాహనాలను రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో నడుపడం వల్ల రోడ్లు నష్టానికి గురవుతు న్నాయని , రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ నడపడం మొదటిసారి గమనిస్తే 1000 రూపాయల జరిమానా, రెండవసారి గమనిస్తే వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ రోడ్ల పై నడుపవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## డిసెంబర్ 09న పెద్దపాపయ్యపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం.

(జనసముద్రం న్యూస్) ప్రతినిధి డిసెంబర్ 07బీ జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జైపాల్ రెడ్డి గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు ఉచితంగా నేత్ర సమస్యలను తొలగించాలని ఉద్దేశంతో డిసెంబర్ నెల 09వ తేదీ సోమవారం రోజున హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జైపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పెద్దపాపయ్యపల్లి గ్రామంతో పాటు ఇతర గ్రామాలకు చెందిన వారు సైతం నేత్ర వైద్య శిబిరంలో ఉచిత చికిత్సలు చేయించుకోవచ్చని, హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.పరీక్షల అనంతరం అవసరమైన వారికి హైదరాబాద్ లో శస్త్ర చికిత్సలు జరిపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## ఎస్సీ కాలనీ పోచమ్మ గుడి పునర్నిర్మాణం ప్రారంభించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ పోచమ్మ గుడి నూతన పునర్నిర్మాణం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి.అనంతరం బొక్క జైపాల్ రెడ్డిని కాలనీ పెద్దలు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



## చారిత్రాత్మక కౌలాస్ కోటను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

జనసముద్రం న్యూస్ జుక్కల్ డిసెంబర్ 7జుక్కల్ మండలంలోని ప్రసిద్దిగాంచిన పురాతన నిర్మాణమైన కౌలాస్ కోటను రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మరియు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం రోజు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు , జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి సందర్శించారు..మెట్ల మార్గంలో కాలినడకన కోట మీదకు చేరుకున్నారు..కోటలోని పురాతన కట్టడాలు, రాజముద్రలు, భారీ ఫిరంగులు, బురుజులు, దేవాలయాలు మొదలగు వాటిని మంత్రి పరిశీలించారు..కోట యొక్క విశిష్టత, ప్రాముఖ్యతలను కౌలాస్ కోట వంశీయులు మంత్రి కి వివరించారు12వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించిన ప్రాచీనమైన ఈ కోట ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని, మరమ్మతులు చేపట్టి కోటకు పూర్వ వైభవం తీసుకురావాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంత్రి కి విజ్ఞప్తి చేశారు..అదేవిధంగా కౌలాస్ నాలాపై వంతెన నిర్మించాలని మంత్రి కి విన్నవించారు..ప్రాచీన కట్టడాలు, పురాతన నిర్మాణాలు, కళాఖండాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు.. తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు..కోటలోని శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలకు మరమత్తులు చేపట్టి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు..

## కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు,కార్యక్రమాలు గురించి యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ గూడూరు నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు కరపత్రాన్ని ఆవిష్కరించారు.అదేవిధంగా ప్రజాపాలన భువనగిరి నియోజకవర్గంలో ఏడాది పూర్తయిన సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ గారు భువనగిరి గడ్డపై 40 ఏళ్ల చరిత్ర తీరగా రాసిన భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా 10 నెలల కాలంలోనే పదేళ్ల తెలంగాణ వెనుకబాటును రూపుమాపిన ప్రజా ప్రభుత్వ సారథి మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు,రాష్ట్ర మంత్రివర్యులుఅందరికీ ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పల్చం సతీష్ గౌడ్,యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి గణేష్ రెడ్డి,మండల నాయకులు యాస నవీన్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అదుపుతప్పిన కారు పల్టీ కొట్టి చెరువులో పడడంతో 5గురు యువకుల మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-అదుపుతప్పిన కారు పల్టీ (దొర్లి పడడంతో) కొట్టగా కట్ట పై నుండి చెరువులోకి పడటం వలన 5గురు యువకులు దుర్మరణం చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామ చెరువు వద్ద శనివారం నాడు జరిగింది.సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.హైదరాబాద్ ఆర్టీసీ కాలనీకి (రెడ్ బకెట్ ఎదుటగల) 6గురు యువకులు కలిసి శుక్రవారం అర్ధరాత్రి తర్వాత (12 గంటల) కారులో బయలుదేరా మనీ,మార్గమధ్యంలో రంగారెడ్డి జిల్లా,అబ్దుల్లాపూర్మెట్ శివారులో గల రామోజీ ఫిలింసిటీ సమీపంలో ఓ వాహనం స్తంభానికి ఢీకొట్టడంతో అక్కడ ట్రాఫిక్ జామడం వల్ల అర్ధగంట - ముప్పావు గంట అనంతరం,తిరిగి బయలుదేరి యాదాద్రి భువనగిరి జిల్లా,భూదాన్ పోచంపల్లికి రావడం జరిగిందని వీరిలో బతికి బయటపడ్డ మణికంఠ చెప్పారు.అనంతరం ఇక్కడ తినడానికి ఏం దొరకకపోవడంతో చాయ్ హొటల్ వద్ద చాయ్ తాగి,మళ్లీ కొత్తగూడెం( విజయవాడ హైవే రోడ్డు) వద్దకు వెళ్లామని,అక్కడ కూడా తినడానికి ఏమీ దొరకకపోవడంతో వెళ్దాం అనుకున్న తరుణంలో కార్ నడుపుతున్న వంశీ ఇంత దూరం ఎలాగూ వచ్చాము.కళ్ళు తాగి వెళ్దాం అనడంతో తిరిగి పోచంపల్లి వైపు వస్తుండగా జలాల్పురం చెరువు కట్ట మూలమలుపు వద్ద అర్థం కాక కారు అదుపుతప్పి పల్టీ (దొర్లి పడడంతో) కొట్టగా చెరువులోకి పడిపోయిందని ఎక్కెక్కి ఏడుస్తూ మణికంఠ వివరించాడు.తాను డ్రైవర్ పక్కన ముందు సీట్లో కూర్చున్నానని,ఎలాగో ఎలాగో పగలగొట్టుకొని బయటికి వచ్చానని తెలిపాడు.కారులో తనతో పాటు కారు నడుపుతున్న వంశీ,వినయ్,హర్ష,బాలు,విగ్నేష్ లు ఉన్నారని వివరించాడు.తాను బయటికి వచ్చి రోడ్డుపై నిలబడగా ఒక పాలన్న వచ్చి,స్టేషన్కు తీసుకెళ్లాడని వివరించాడు.



మణికంఠ ఎలాగో అలాగా మృత్యుంజయుడుగా బయటపడ గా,మిగతా 5గురు కారు నీటిలోనే మునిగి చనిపోవడం జరిగింది.దీంతో సంఘటన స్థలానికి పోలీసులతోపాటు దారిన వచ్చి, పోయేవాళ్ళు, సమీప గ్రామ జలాల్పూర్ గ్రామస్తులు చాలామంది సంఘటన స్థలానికి చేరుకున్నారు .త్రాలు కట్టి కారును ఒడ్డుకు లాక్కొచ్చారు.కార్ డోర్లు తీసి,మృతదేహాలను బయటికి తీశారు. అనంతరం పోలీసులు పంచనామా చేసి,మృతదేహాలను అక్కడినుండి తరలించారు. కల్లు కోసం వచ్చి (కానరాని లోకాలకు) కతమైనట్లుందనీ,నిలువున్న పానం నీళ్లలో పోయినట్లయిందనీ పేర్కొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేసిన ప్రణవ్.

**- ఎంజెపిటీబి పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు**

**- విద్యార్థుల్లో ధైర్యాన్ని,భరోసా నింపడానికే ఈ సందర్శన..**

**- నేరుగా పిల్లలతో మధ్యాహ్న భోజనం.**

**ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిక.**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి) గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో అన్నిరకాల సౌకర్యాలు చేపడుతున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక,సైదాపూర్ మండలాల పరిధిలోగల ఎంజెపిబిటి బాలుర పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వసతులపై ఆరాతీసి విద్యార్థుల తో కాసేపు ముచ్చటించారు.గతానికంటే భిన్నంగా విద్యార్థుల డైట్ విషయంలో అనేక రకాల



చర్యలు తీసుకుంటున్నామని,మధ్యాహ్న భోజన విషయంలో ఇంటిని మరిపించేలా మంచి పౌష్టికాహారాన్ని అందజేసేలా కృషి చేస్తున్నామని,పదేళ్లుగా పెరగనటువంటి డైట్,కాస్మోటిక్ చార్జిలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 40 శాతం పెంచామని ఇది పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై అవస్థవాలు మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వారు కూడా పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేసిన తర్వాత సౌకర్యాలపై ఆరా తీయాలని సూచించారు.ఈ విషయంలో సంబంధిత అధికారులతో ఇప్పటికే పలుమార్లు మాట్లాడామని నాణ్యత విషయంలో ఎక్కడ తగ్గకూడదని ఇప్పటికే పలు సూచనలు చేసినట్టు తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉండి కాంట్రాక్టర్ల సంబంధాలతో ప్రభుత్వం పై బురద చల్లె ప్రయత్నం చేస్తే చూస్తూఊరుకోమని హెచ్చరించారు.పాఠశాలలను సందర్శించినప్పుడు పిల్లలు,వారి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారని ఇది బీఆర్ఎస్ నాయకులు గమనించాలని కోరారు.

## చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం భారీ బహిరంగ సభలను జయప్రదం చేయండి

### ఎసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి సిపిఎం మున్సిపల్ పట్టణ కమిటీ సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం జిల్లా 3వ మహాసభల సందర్భంగా ఈనెల 15వ తేదీన చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని నర్సింహ తెలియజేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడిన నుండి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం,విద్యా,వైద్యం,ఉపాధి అందరికి అందించాలని,ప్రాజెక్టులు పూర్తి చేయాలని,మూసీ జల కాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి,కృష్ణ జిల్లాలు అందించాలని,స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని అనేక ఉద్యమాలు నిర్వహించామని అన్నారు.ఈ మూడు రోజులు నిర్వహిస్తున్న మహాసభలలో మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని ఈ సందర్భంగా 15న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,మాజీ





శాసనమండలి సభ్యులు,సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లె సీతారాములు,మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి లు పాల్గొంటున్నారని అన్ని వర్గాల ప్రజలు ఈ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.అనంతరం బహిరంగ సభను జయప్రదం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భూధాన్ పోచంపల్లి మున్సిపల్ పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్,పట్టణ కమిటీ సభ్యులు కొడె బాల్ నర్సింహ,వడ్డెపల్లి యాదగిరి,బుగ్గ లక్ష్మయ్య,కొనమోని కృష్ణ,బెతి కమలమ్మ పార్టీ సభ్యులు ఎలగందుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోశాలపై దాడి చేసిన దుండగులను అరస్ట్ చేయాలని ధర్నా

యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.7) జనసముద్రం న్యూస్ ఆలేరు మండలంలోని బహదూర్ పేట గ్రామంలోని శ్రీ సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి,బిఆర్ఎస్,బజరంగ్ దళ్,ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోశాలపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించి గోవులను రక్షించాలని డిమాండ్ చేశారు.దాడికి పాల్పడిన జెసిబి ని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా దునగలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు అమ్మ లాంటి గోవును రక్షించాలని కోరారు.అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుల శంకర్,కళ్లెం రాజు,శివకృష్ణ,సందీప్,దయ్యాల సంపత్,పత్తి వెంకటేష్ ,జట్ట బాల నర్సయ్య,వట్టిపల్లి మొగిలి మల్లయ్య,వస్పరి స్వామి, సందీప్, సంఫీ మైసయ్య,వస్పర్ నరసయ్య,రాయపురం శ్రీనివాస్,పుప్పాల బీరప్ప,పుష్ప రమేష్,జంగా సురేష్,మల్లేష్,చెక్క శేఖర్,చెక్క భాస్కర్,లక్కాకుల రమేష్,లక్కాకుల శ్రీరామ్ పాల్గొన్నారు.



# వెలమలను దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని డివిజన్ వెలమ సంఘం ఆధ్వర్యంలో నిరసన.





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి )షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అకారణంగా వెలమ కులాన్ని దూషిస్తూ కించపరుస్తూ నాన రకాలుగా మాట్లాడటాన్ని నిరసిస్తూ హుజురాబాద్ డివిజన్ వెలమ సంఘం ఆధ్వర్యంలో హుజురాబాద్, ఎల్కతుర్తి కమలపూర్ మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసి పోలీసులకు రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేశారు. ముందుగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. శంకర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, తహసిల్దార్ కనుకయ్యలకు ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెలమ సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ వెలమ కులాన్ని దుర్భాషలాడుతూ దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని హుజురాబాద్ వెలమ సంఘం నాయకుల డిమాండ్ చేశారు. శంకర్ దూషించడానికి నిరసిస్తూ వెలమ కులానికి చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఆయనపై చర్యలు తీసుకునేలా చూడాలని లేదంటే తక్షణమే తమ పదవులకు రాజీనామా చేసి తమతో పాటు ఉద్యమానికి సిద్ధం కావాలని వెలమ సంఘం నాయకులు సూచించారు. ఎవరైనా మరోసారి వెలమ కులాన్ని గాని వెలమ సంఘం నాయకులను గానీ దూషించినట్లయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆల్ ఇండియా వెలమ సంఘం ఈసీ సభ్యురాలు బొంత గోమతి, హుజురాబాద్ డివిజన్ వెలమ సంఘం అధ్యక్షుడు పంబిడి జగన్మోహన్ రావు, ఉపాధ్యక్షుడు పుల్లూరి ప్రభాకర్ రావు, కార్యదర్శి సాగి రామ్ భద్రరావు, కళ్లెపు మోహన్ రావు, వర్ధినేని రవీందర్ రావు, బోయినపల్లి వెంకటేశ్వరరావు, కళ్లెపు రాఘవరావు, గుజ్జ మలహల్ రావు, జనగామ రాజేశ్వరరావు, పొన్నగంటి శ్రావణ్ రావు, కన్వీనర్ కళ్లెపు సుధాకర్ రావు, నామ శ్రీనివాసరావు, మాసాడి ముత్యంరావు, మాసాడి బాపూరావు, సాగి వీరభద్రరావు, బొంత మాధవరావు తక్కల్లపల్లి వెంకట్రావు , దేవేందర్ రావు, కే రాఘవరావు గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ వసతి గృహంలో రాగింగ్ ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ విద్యార్థి..?

**ప్రభుత్వ ఆదేశాలు పాటించకుండా, ఎటువంటి పర్యవేక్షణ చేయకుండా కమిషన్లకు, జల్సాల కు అలవాటుపడ్డ డిడి, ఏటీడీవో**

**సమయపాలన పాటించని వార్డెన్ సురేందర్ ను హెడ్ మాస్టర్ సురేందర్ రావు ను మరియు పర్యవేక్షణ చేయని ఏటీడీవో భాస్కర్ రావు డిడి సైదా నాయక్ ను వెంటనే సస్పెండ్ చేయాలి**

**లేనియెడల ఏటీడీవో కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం**

**తేజావత్ వాసు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంబాడి హక్కుల పోరాట సమితి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 7

మహబూబాబాద్ జిల్లా: గూడూరు మండల కేంద్రంలోని బాలురు ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థి ఈశం రుత్విక్ ను పదవ తరగతి విద్యార్థులు ర్యాగింగ్ చేయడంతో ఆ వేధింపులను తట్టుకోలేక ఎలర్జీ మందు స్పిరిట్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ సంఘటన గూడూరు మండలంలో చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ రాష్ట్ర కార్యదర్శి జగన్ నాయక్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ హుటాహుటిన జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కు చేరుకొని అక్కడ ఉన్న వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వాసు నాయక్ మాట్లాడుతూ ఆరో తరగతి విద్యార్థికి పదవ తరగతి విద్యార్థులు ఇద్దరూ రాగింగ్ చేయడంతో పలుమార్లు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని విద్యార్థి రోదిస్తూ తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ డిడి మరియు ఏటీడీఓ భాస్కర్ రావు కేవలం పర్సంటేజీ కమిషన్ల కోసమే చేస్తున్నారు తప్ప విద్యార్థుల పట్ల ఎటువంటి శ్రద్ధ చూపకుండా వారికి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. వార్డెన్ సమయపాలన పాటించకపోవడం వల్లనే విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది అన్నారు. అదేవిధంగా హాస్టల్ వార్డెన్ మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాల, ఆశ్రమ పాఠశాలలో కల్తీ ఆహారం పెట్టడం వలన విద్యార్థులు చనిపోతున్న సంఘటనలు చూస్తున్న కూడా మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి సైదా నాయక్, ఏటిడిఓ భాస్కరరావు ఎటువంటి పర్యవేక్షణలో చేయడం లేదు వీరు కేవలం కమిషన్ల కోసమే ఉద్యోగాలకు పరిమితం అవుతున్నారు. జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.ప్రభుత్వం విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి వారికి మేస్ చార్జీలు పెంచి, పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలని, నాణ్యమైన విద్యను అందించి వారి బాగోగులు చూసుకోవాలని రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అధికారులను ఆదేశాలు జారీ చేసిన కూడా ప్రభుత్వ ఆదేశాలను కూడా పట్టించుకోకుండా జిల్లా స్థాయిలో ఉండే జిల్లా అధికారులు డిడి సైదా నాయక్, ఏటిడిఓ భాస్కరరావు, హెడ్మాస్టర్ సురేందర్ రావు, వార్డెన్ సురేందర్ లు కేవలం కమిషన్ల కోసమే తూతూ మంత్రంగా పర్యవేక్షణలు చేస్తూ వచ్చే కమిషన్ డబ్బులతో జల్సా లకు అలవాటు పడ్డారు.కనుక ఎటువంటి పర్యవేక్షణలు చేయని డిడి సైదా నాయక్ ను, సమయపాలన పాటించని హెడ్మాస్టర్ సురేందర్ రావు ను, వార్డెన్ సురేందర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భూక్య జగన్ నాయక్, జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా సంక్షేమ శాఖ ఏవో అర్జున్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది.. శాసనసభ్యులు డా.మురళీ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 7 మహబూబాబాద్ జిల్లా సముద్రం మండలంలోప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ కేసముద్రం మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా 7 రోజు కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్షమ పథకాలు అమలు చేస్తున్నామని గృహజ్యోతి,మహాలక్ష్మి, ఉచిత గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ,సన్న వడ్లకు 500 మద్దతు ధర,ఒక్క సంవత్సర పాలనలోనే వేలాది ఉద్యోగాలఇచ్చామని, 22 శాతం ఉన్న నిరుద్యోగాన్ని 18 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇందిరమ్మ పాలనది అని అన్నారు అతి త్వరలో రేషన్ కార్డులు నూతన పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తామని గత ప్రభుత్వం పైవేవీ. పట్టించుకోలేదని, ఆరున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి ప్రజలకు మాత్రం తెలంగాణ సంపన్న రాష్ట్రమంటూ అబద్ధాలు చెప్పిందని తెలియజేశారు.గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉండేదని నేడు ఒకటో తారీకున ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని అన్నారుసంవత్సరకాలం పూర్తి కాకముందే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని వారి పదేళ్ల పాలనలో ఏం సాధించారో వెనకకు తిరిగి చూసుకోవాలని హితవు పలికారు.ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు దొరిలిన,కొన్ని నమోదు కాకపోయినా వాటిని పునర్ దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని నిజమైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ పిసిసి సభ్యులు దశ్రు నాయక్ మాజీ జడ్పీటిసి బండారు వెంకన్న, బండారి దయాకర్, మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ శ్రావణ్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,డైరెక్టర్లు,మండల పార్టీ నాయకులు యూత్ నాయకులు,మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, వార్డు మెంబర్లు,అధికారులు,గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## సొంతగూటికి కాంగ్రెస్ పార్టీలో చేరిన చాంద్ ఖాన్

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.07,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణానికి చెందిన ఐఎన్టియుసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ అధ్యక్షులు చాంద్ ఖాన్ శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గాతంలో బలమైన కారణం వల్ల పార్టీకీ దూరం కావడం జరిగిందని తెలిపారు.ఈ సారి కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమలలో మరియు ప్రజలలో పెరుగుతున్న ఆదరణ వల్ల మళ్ళీ సొంత గూటికి చేరాను అని తెలిపారు.



## చారిత్రాత్మక నాగన్న మెట్ల భావిని సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

జనసముద్రం న్యూస్ లింగంపేట్ డిసెంబర్ 7

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిధిలోని లింగంపెట్ మండల కేంద్రంలో గల 400 సంవత్సరాల చారిత్రాత్మక నాగన్న మెట్ల భావిని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ తో కలిసి సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 400 సంవత్సరాల చారిత్రాత్మక గల నాగన్న మెట్ల భావిని పునరుద్ధరించిన స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ %డ% రైన్ వాటర్, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. లింగంపెట్ నాగన్న మెట్ల భావి నీ పర్యటక కేంద్రగా తీర్చిదిద్దడానికి కావలసిన ప్రభుత్వ సహకారాన్ని అందిస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఎంపీ సురేష్ శెట్కర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## జిల్లా ఆసుపత్రిలో మైత్రీ ట్రాన్స్ క్లినిక్ ప్రారంభం

**- అంగన్ వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు యూనిఫార్మ్స్ పంపిణీ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్.7

మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రి నందు ట్రాన్స జెండర్ల కోసము మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్య అతిథి గా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గురువారము ట్రాంజెండర్స్ మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఉపయోగించుకోవాలని మరియు వారికి సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూరాలని అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని అంగన్వాడి సెంటర్, జామాండ్లపల్లి నడివాడ అంగన్ వాడీ సెంటర్ ను ప్రారంభించి విద్యార్థులకు యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ధనమ్మ సిడిపిఓ శిరీష మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్ డాక్టర్ జగదీష్ భానోత్ మరియు ట్రాన్స జెండర్ జిల్లా అధ్యక్షులు వర్షా ఉపాధ్యక్షులు హరిణి మరియు పావని వాహిని స్వప్న పాల్గొన్నారు.



## ప్రభుత్వం బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలని అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందించిన తెలంగాణా బీఈడీ నిరుద్యోగుల సంఘం నేతలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బి.ఎడ్ నిరుద్యోగుల సంఘం ఆదేశాల మేరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను 100% డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని కలెక్టర్లకు మరియు డిఇఓ లకు వినతి పత్రం అందించాలని పిలుపులో భాగంగా మన మహబూబాబాద్ జిల్లాలో సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సాల్ టోప్పో కి మరియు డిఇఓ కి వినతి పత్రం అందించి, 100% స్కూల్ అసిస్టెంట్ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా మాత్రమే భర్తీ చేయాలని,ఎస్జీటీ వారికి ఇస్తున్న 70% ప్రమోషన్స్ కోటను రద్దు చేయాలని,ఉపముఖ్యమంత్రి చెప్పిన 6000 టీచర్ పోస్టులే కాకుండా ఖాళీ అయిన ఉపాధ్యాయ పోస్టులను అన్నిటినీ భర్తీ చేయాలని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బి.ఎడ్ నిరుద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సలవది పాండు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్ కుమార్ ,చట్ల శ్రీనివాస్,ఐలేశ్వర్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ లో బ్లూ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 7మహబూబబాద్ జిల్లా లోఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి విద్యార్థులు బ్లూ కలర్ డ్రెస్సులతో అలరించారు అలాగే బ్లూ కలర్ యొక్క ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు అనంతరం పిల్లలు ఆటలు మాటలతో బ్లూ డే కార్యక్రమంలో చాలా హుషారుగా పాల్గొని ఆటపాటలతో అలరించారు పాఠశాల డైరెక్టర్ కోనకంచి రామకృష్ణ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎన్నో రకాల రంగులు ఉన్నాయి వాటి యొక్క ప్రాముఖ్యత అవి వాటి చిహ్నంగా చాలా విషయాల్ని మనకు గుర్తు చేస్తాయి పిల్లలు రంగుల పట్ల చాలా శ్రద్ధగా వహించి వాటి యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని జీవితం లో ముందుకు సాగాలని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు కార్యక్రమంలో శ్రీమతి మమత ప్రిన్సిపాల్ రావు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్ర మాన్ని విజయ వంతం చేశారు




## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 7

మహబూబబాద్ జిల్లా కేసముద్రం మండలంలో

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నేడు కేసముద్రం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్యా మురళీ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బండారు వెంకన్న, బండారు దయాకర్, దస్రు నాయక్, కదిరే సురేందర్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వసంతరావు, ఎండి అయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, నారాయణరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, బానోత్ చిన్న వెంకన్న, ఎంపీడీవో క్రాంతి కుమారి, మార్కెట్ సెక్రటరీ,అధికారులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# దివ్య క్షేత్రం భద్రాద్రిలోకన్నుల పండుగగా జరిగిన శివ పుత్ర సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణం.



జన సముద్రండిసెంబర్7 బ్యూరో చీఫ్ టి జి %d% ఎపీదివ్య క్షేత్రం భద్రాచలంలో పవిత్ర గోదావరి స్నాన ఘట్టాల వద్ద గత 100 సంవత్సరాలకు పైగా భక్తుల సేవ లందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శని వారం స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహిం చారు. సుబ్బారాయుడి షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, నాగదే వతలకు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం సహస్రనా మార్చన మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి శ్రీ వల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారికి పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహిం చారు. ఆలయ అర్చకులు కంజర్ల. సుబ్రహ్మన్యాచార్యులు, భాస్కరుని. సురేష్ శర్మ, రాధాకృష్ణ శాస్త్రిల పౌరోహిత్యంలో స్వామి వారి కళ్యాణం నిర్వహిం చారు. భక్తుల కోరిన కోర్కెలను తీరుస్తున్న అత్యంత ప్రభావం గల ఈ దేవాలయం లో వేకువ జాము నుండి పెద్ద సంఖ్యలో భక్తులు సుబ్రహ్మణ్యేశ్వర దర్శనం చేసుకున్నారు. పూలు పడగలు నాగదేవతలకు భక్తులు సమర్పిం చారు. పవిత్ర నది తీరంలో వేంచేసియున్న వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర, నాగదేవత, నవగ్రహాల ఈ ఆలయ పునరుద్దరణ నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమములు జరుగుచున్నవి. పురాతనమైన ఈ దేవాలయ అభివృద్ధికి దాతలు సహాయం అందించాలని భక్తులు కోరుతున్నారు. దయచేసి 3 ఫోటోలు వేయగలరు.



# నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి:-

జన సముద్రం న్యూస్ డిసెంబర్07కంగ్టి మండల్ ప్రతినిధి:ఇటీవల ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గారితో ఆశీస్సులతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కాలే రాజుకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సన్మానించడం జరిగింది అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతో పాటు విశ్వనాథ్ పాల్గొన్నారు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈరోజు నారాయణఖేడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించిరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి కొమ్మిడి రాకేష్ రెడ్డి 50 కేజీల బియ్యం అందజేత

(జనసముద్రం న్యూస్ ప్రతినిధి) వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన చల్పూరి రవీంద్ర చారి అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో తన సూచన మేరకు రాకేష్ అన్న సైన్యం కుటుంబ యజమాని కోల్పోవడం దురదృష్టకరమని భావించి మానవతా దృక్పథంతో మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల పంపించగా శనివారం రోజున బియ్యం అందజేశారు.రాకేష్ అన్న యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్ కుమార్, సంపత్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, గురువారెడ్డి మధుసూదన్, శ్యామ్, కుమార్, సాయికిరణ్, సోయల్, సమ్మయ్య, లక్ష్మణ్, పరిపూర్ణాచారి, సమ్మయ్య, శ్రీకాంత్, కార్తీక్, సమ్మయ్య, విద్యాసాగర్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన

జనసముద్రం న్యూస్, భీమారం: భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం రోజున రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సందర్శించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రానున్న రోజులలో ప్రభుత్వ బడులలో ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టనున్నట్లు మధ్యాహ్నం భోజన తయారీ సరుకుల పరిశీలన మధ్యాహ్న భోజన కార్మికులు తమకు నెల నెల చెల్లించవలసిన డబ్బులు ప్రభుత్వం సక్రమంగా చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు స్వయంగా భీమారంలో ఆకునూరి మురళి మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులలో ఉన్న ఇబ్బందులు ను సమగ్ర నివేదిక తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయను న్నట్టు తద్వారా ప్రభుత్వ బడులు బలోపేతమై పేద పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవచ్చని తద్వారా వారు ఉన్నత స్థానానికి వెళ్తారని అన్నారు వారి వెంట మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య మండల విద్యాధికారి సురేష్ అన్నారు

# ప్రజాపాలన విజయోత్సవలలో నేడు సీఎం , మంత్రిలు ప్రమాణ స్వీకారం కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులకు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు పిసిసి ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 తేదీ నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మైనంపల్లి హనుమంతరావు ప్రజా పాలన విజయోత్సవాలు సంబరాలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా 7వ రోజు ఈరోజు మల్కాజ్గిరి చేరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసే ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజు సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి నియోజకవర్గం కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి ఆర్టీసీ బస్సులో ప్రయాణికులకు కేకు స్వీట్లు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి నియోజకవర్గం కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజల నుండి అర్జీలు తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి గా శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులకే రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందించడం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రతి ఇంటింటికి అందించడం, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందించడం,ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంచి ప్రైవేట్ ఆస్పత్రులలో పేద ప్రజలకు వైద్యం చేసుకునేటట్టుగా వెసులుబాటు కల్పించడం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు సంవత్సర కాలంలో అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం అలాగే రైతులు పండించిన వడ్లకు సరైన గిట్టుబాటు ధర అందించడంతోపాటు సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా అందిస్తూ రైతుల అకౌంట్ లలో వారం రోజులలోనే డబ్బులు పడేటట్లుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుందని అన్నారులిగత పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల అప్పులు చేసి కేసీఆర్ చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం 60 వేల కోట్ల రూపాయలు మిత్తులు కడుతూ ఆర్థిక సమస్యలను అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూహామీలను చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు బిజెపి టిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం అనేక ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బిజెపి టిఆర్ఎస్ పార్టీ నాయకులకు అర్థమైందని ఎన్ని అడ్డంకులు సృష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఈకార్యక్ర మంలో మల్కాజ్గిరి కాంగ్రెస్ నాయకులు

# యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ ఘనంగా సన్మాసం- మండల్ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణ రెడ్డి



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి యువజన కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఎన్నికలలో గెలుపొందిన యువజన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం మండల వర్కింగ్ అధ్యక్షులు పాశం శివానంద్ గార్ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ గారికి మరియు అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి గారికి మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్ మరియు జిల్లా అసెంబ్లీ మండల కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లాలని అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబురావు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర వెంకటేష్ యాదవ్ ఎల్లమ్మ జంగయ్య చిన్నం శ్రీనివాస్ ఎడ్ల శ్రీనివాస్ విటల్ వెంకటేశం చిన్నబత్తిని ఉదయ్య పిట్టల వెంకటేశం యువజన కాంగ్రెస్ నాయకులు ఏడు మేకల మహేష్ లకావత్ సురేష్ ఉడుతా కార్తీక్ పుట్ట శివ కొండమడుగు అశోక్ జమ్ముల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మ విశ్వాసం తో ముందుకు వెళ్ళాలి ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7 మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రూప్ -4 లో సెలెక్ట్ అయినా ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్స్. మహబూబా బాద్ జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకముగా కలవడం జరిగింది.మహబూబాబాద్ జిల్లా కు ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకొని వచ్చి జిల్లా పోలీస్ కార్యాలయంలో రిపోర్ట్ చేయడం జరిగింది. ఐతే ఇందులో 13 మంది గ్రూప్ – 4 పోటీ పరీక్ష రాసి సెలెక్ట్ అవ్వడం జరిగింది.వారు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకముగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఒకసారి ఉద్యోగం వచ్చాక అంతటితోనే ఆగిపోకూడదు అని అన్నారు. ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలి అని అన్నారు. ఇంకా పై స్థాయి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఉండాలి అని ఎస్పీ ఉద్దేశించారు.ఈ కార్యక్రమం లో ఆర్.ఐ అనిల్, గ్రూప్ -4 లో సెలెక్ట్ అయినా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్యం స్వామి అష్టోత్రము పుష్కలంకరణ కళ్యాణోత్సవం అభిషేకాలు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:-శ్రీ ధర్మశాస్త్ర శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు, వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు ,అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు గార్ల ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య షష్టిసందర్భంగా, ఆర్ నరేంద్ర శర్మ పంతులు ఆధ్వర్యంలో, అభిషేకాలు వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా, నిర్వ హించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో,కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఆర్గ నైజింగ్ సెక్రటరీ చీకటిమల్ల రాములు గురుస్వామి, ప్రచార కార్యదర్శి పాలకుర్తి వేణుమాధవ్ మాజీ అధ్యక్షులు మంచాల ప్రభాకర్ మరియు, ఇట్టి కార్యక్రమంలో సభ్యులు పూల శ్రీనివాస్ పోకల సోమన్న, జీడిగం లక్ష్మయ్య, కరుణాసాగర్ , ఇరుకుల్ల శ్రీనివాస్, రాచమల్ల వినోద్, శెట్టి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాద పంపిణీలో 700 మంది అయ్యప్ప స్వాములు బిక్ష స్వీకరించడం జరిగింది.



# ఆంజనేయులు స్వామి విగ్రహ ప్రతిష్ట కు అందరు హాజరు కావాలి

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి,:

భువనగిరి పట్టణ%శీ% లోని స్థానిక భువనగిరి గుట్ట వద్ద ఏర్పాటు చేసిన ఆంజనేయులు స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కు భక్తులు అధిక సంఖ్య హాజరు కావాలి అని ఆలయ కమిటీ పిలుపు ఇచ్చారు ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ వాడిచార్ల లక్ష్మి కృష్ణ యాదవ్. 100000/- మరియు దొంత లక్ష్మణ్ గారు 100000/- లక్ష రూపాయలు ఆలయ కమిటీ కీ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు తాడూరి కిష్టయ్య. తాడూరి చంద్ర య్య. తాడేం రాజశేఖర్. బలరాం. తాడూరి బాల శంకర్.తాడూరి మల్లేష్. ఉట్కూరి భాస్కర్. రామాంజ నేయులు. మనీష్ చాంద్ తదితరులు పాల్గున్నారు.



# కవ్వాల్ అభయారణ్యం లో పర్యటించిన సీసీఎంబి పిహెచ్డి విద్యార్థులు

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 7

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోన కవ్వాల్ అభయారణ్యంలో హైదరాబాదులోని సిసిఎంబి పిహెచ్డి విద్యార్థులు పర్యటించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా వారు శనివారం సాయంత్రం జన్నారం మండలంలోని బైసన్ కుంట ,వాచ్ టవర్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అభయారణ్యం వన్యప్రాణుల రక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి వారికి అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్డి విద్యార్థులు అటవీ అధికారులు ఉన్నారు.



# పోలింగ్ స్టేషన్లో తుది జాబితా విడుదల’

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం నవంబర్ 7 మెదక్ జిల్లా:

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా డ్రాఫ్ పోలింగ్ స్టేషన్ కేంద్రల జాబితా విడుదల చేసినట్లు ఎంపీడీవో దామోదర్, ఎంపీ ఓ గిరిజారాణి తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో నోటీసు బోర్డుపై ఉంచినట్లు తెలిపారు. వారి వెంట కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారు.



# కొలిచేలిమ సాయికుమార్ కన్నె స్వామీ నివాసం వద్ద అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామీ పడి పూజ

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.07,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో గౌరీభట్ల ప్రమోద్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు కొలిచేలిమ సాయికుమార్(కన్నె స్వామి) నివాసం వద్ద అయ్యప్ప స్వామీ పడి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో గురు స్వాములు కడారి వెంకటేశ్,ఆలేటి నర్సింగ్ రావు,చేగూరి రామనంద్,పొగాకు శ్రీనివాస్ ఆధ్వర్యం లో జరిగింది.ఇట్టి కార్యక్రమానికి అముదాల రాజేందర్ గౌడ్ సింగర్,స్వాములు వంగూరి ప్రవీణ్ కుమార్, కొలిచేలిమ మహేష్,సందీప్,చాకలి ప్రభురాం,పవన్,వంగూరి శంకర్ యాదవ్, నామాల నిఖిల్,దేగల బాబు,కడారి ప్రణయ్,కుంచారపు కళ్యాణ్,వెంకట్ రెడ్డి, ఆలకుంట్ల శ్రీకాంత్,నాయకులు కొలిచెలిమ ఆనంద్,బాలరాజు(టిల్లు),వెంకటేశ్,మహేష్ మరియు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టాలి - దేశ వ్యాప్తంగా కులగణన చేయాలి పంచాయతీరాజ్ ఎన్నికలలో బి.సి.లకు 42% కేటాయించాలని

## బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:భువనగిరి : పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టాలని, దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని, పంచాయతీరాజ్ ఎన్నికలలో బి.సి లకు 42% కేటాయించాలని, దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. భువనగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆఘ-మేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30 సం.రాలుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బి.సిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ గొర్రెలు %-% బర్రెలు %-%పందులు %-% పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు.చివరకు కులగణన చేసి బీసీల జనాభా కూడా లెక్కించడానికి ఈ అగ్రకుల ప్రభుత్వాలకు మనసు రావడం లేదు. లెక్కలు తీస్తే రిజర్వేషన్లు పెంచవలసి వస్తుందని భయపడుతున్నారు. ప్రజలకు, కుక్కలకు, ఇతర జంతువులకు లెక్కలు ఉన్నవి కానీ బీసీలు ఎంతమంది ఉన్నారో లెక్కలు లేవన్నారు. బీసీలకు కేంద్రస్థాయిలో ఒక్క స్కీము కూడా లేదు. కాలేజీ కోర్సుల్లో చదివే విద్యార్థులకు ఫీజులు కూడా మంజూరు చేయడం లేదు. భారతదేశం అగ్ర దేశంగా తయారవుతుందని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు చదువుకునే పేద పిల్లలకు ఫీజులు కూడా కట్టే స్థితిలో లేదన్నారు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. బి.సిలకు ఏయే రంగాలాలో అన్యాయం జరిగిందో చూద్దాం.ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలి. కానీ మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచిపెట్టారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు. కానీ మనదేశంలో పీడిత కులాలను ఇంకా అంది వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రా యపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపారు పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు. ఈ సమావేశంలో లిబీసీ సంఘం జాతీయ సంఘం బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ,పల్లగొర్ల మోదీరాందేవ్,వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్, జయంతి, రవి యాదవ్, పుట్టా వీరేష్, గుండెబోయిన సురేష్,వంశీ, జంగయ్య,బాలస్వామి,బాలయ్య, తదితరులు పాల్గొన్నారు తదితరులు పోల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి విద్యలో నైపుణ్యం పెంచుకోవాలి. జిల్లా ఎస్పీ వెల్లడి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో "మెగా టీచర్స్ అండ్ పేరెంట్ మీటింగ్" నిర్వహణలో భాగంగా, జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు చింతలపూడి లో ఉన్న హైస్కూల్లో స్వయముగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో మమేకమై విద్యార్థిని విద్యార్థులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మత్తుకు బానిస అయితే అది జీవితంలో వదులు కోలేని వ్యసనం అవుతుందని, అలాగే సెల్ ఫోను కు కూడా అలవాటు పడితే అటువంటి వ్యసనాన్ని వదులుకోవడం అనవసరమైన విషయాల గురించి సెల్ ఫోన్ తరచుగా వాడటం వలన ఇబ్బందులను కొని తెచ్చుకోవాల్సి వస్తుందని, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల యొక్క ఆశయ సాధన కొరకు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించిన జిల్లా ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధి అధికారులు అందరూ (డీఎస్పీ స్థాయి నుండి ఎస్ఐ స్థాయి వరకు) ఈ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ మీటింగ్ లో "డ్రగ్స్ వద్దు బ్రో" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, పోలీసులు "డ్రగ్స్ వద్దు బ్రో" అనే అంశంపై విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు వివరించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు, నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం వంటి అంశాలను వివరించారు. అధికారులు చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలుఆడవారు - నేటి సమాజంలో మార్పుకు కారకులుమగవారికి సమానంగా, ఆడవారు కూడా ఐటి రంగంలో, ఉన్నత విద్య, మరియు ఉద్యోగా ల్లో ముందంజలో ఉన్నారని, వారు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అధి కారులు పేర్కొన్నారు.విద్య యొక్క ప్రాధాన్యతవిద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని, కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు."తలదించుకుని చదివితే, సమాజంలో తలెత్తుకునేలా ఉంటారు" అని విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ, 20 సంవత్సరాల పాటు కష్టపడి చదివితే, 80 సంవత్సరాల సుఖజీవితాన్ని పొందవచ్చని వివరించారు.మత్తు పదార్థాల అనర్థాలమత్తు పదార్థాల వలన విద్యార్థుల నాడీ వ్యవస్థ దెబ్బతింటుందని, ఆరోగ్యం పాడవుతుందని, విద్యపై ఆసక్తి కోల్పోతారని హెచ్చరించారు.బాల్య వివాహాలపై అవగాహనమారుమూల ప్రాంతాల్లో అవగాహన లేక బాల్యవివాహాలు జరిపే తల్లిదండ్రులను చట్టానికి సహకరించాలని సూచించారు. బాల్య వివాహం వల్ల బాలికలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని, ఇలాంటి అంశాలను నివారించేందుకు 1098 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన:బాలికలకు ఈ అంశంపై అవగాహన కల్పించి, ఆపద సమయంలో పోలీసు సహాయాన్ని ఎలా పొందాలో వివరించారు.పోలీసు అత్యవసర సేవలు:డయల్ 112 ద్వారా 10 నిమిషాల్లో సహాయం పొందవచ్చని వివరించారు.అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు 9550351100 వాట్సాప్ నంబర్ ద్వారా సమాచారం అందించాలని, సమాచారం గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.సామాజిక బాధ్యత:విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అనర్థాలను గుర్తించి, అవగాహన కల్పించవలసిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.ఈకార్యక్రమం ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు మంచి మార్గదర్శనం పొందారు.

# సమాచారం లేకుండాహడావిడిగా గ్రామసభనిర్వహించిన రెవెన్యూ సిబ్బంది.

జనసముద్రం డిశంబర్7 బ్యూరో చీఫ్ టిజి ఎ పి ప్రజలకు సమాచారం తెలియకుండా కనీసం మీడియా కు కూడాతగు సమాచారము లేకుండా రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు హడావిడిగ్రామసభ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇండ్లకు సంబంధించిన కేటాయింపులు జరిగినట్లు ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో భద్రాచలం ఎమ్మార్వో ఆఫీస్ ద్వారా జరిగిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అనేక అవకతవకల గురించి ఆ సమయంలోనే మీడియాలో, షోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరగడం ప్రజలందరికీ తెలిసిందే, మళ్లీ ఇప్పుడు కూడా ఇండ్ల కేటాయింపులో గతంలో జరిగినట్లే ధన ప్రభావం ఉంటుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న కొమెర

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 7.

మాచర్ల పట్టణం లోని చెన్నకేశవ కాలనీ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలోమాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, పాఠశాల చైర్మన్ శాంతి కుమారి, వైస్ చైర్మన్ రమణ కుమారి మరియు 82వ బూత్ ఇంచార్జి వర్ల రాములు, ఆలేటి వాసు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లితండ్రుల తో కలిసి విద్యార్థుల గురించి పలు అంశాలు గురించి చర్చించి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయటం జరిగింది.





# ఒక దాత సహాయంతో శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి భోజనాల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 7.

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణమునందు గాంధీ బొమ్మ సెంటర్లో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఒక దాత కుటుంబం సాయంతో 300 మందికి శనివారం అన్నప్రసాద భోజనాలు పంపిణీ శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. ఈ నారాయణ సేవ కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు మాట్లాడుతూ నాలుగు నెలల నుంచి దాతల సహాయంతో అన్న ప్రసాద వితరణ ఇప్పటికీ 7000 మందికి పైగా నిర్వహించామని తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి , ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, కన్వీనర్ భవిరిశెట్టి సీతామహాలక్ష్మి , కొల్లిపొర వెంకటలక్ష్మి కుమారి, చిన్ని అనంతలక్ష్మి , ఆతుకూరి లక్ష్మి , పల్లా పద్మ , తదితరులు పాల్గొన్నారు

# నీటి గుంతలో పడి రైతు మృతి.



జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం నవంబర్ 7 మెదక్ జిల్లా: ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి రైతు మృతి చెందిన ఘటన చిన్న శంకరంపేట్ మండలంలోని గేరిల్ల తాండకు చెందిన నునవత్ మోహన్ (45) తన పొలంలో పనిచేయడానికి వెళ్ళాడు నీటి నిలువ కోసం గుంతను ఏర్పాటు చేసుకున్న దానిలో ప్రమాదవశత్తు జారిపడి మృతి చెందాడు. అతని భార్య సునిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు శంకరంపేట ఎస్సై నారాయణ తెలిపారు.

# యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా ఎలిమినేటి వెన్నెల



జనసముద్రం డిసెంబర్ 07 : డిండి :-

యువజన కాంగ్రెస్ డిండి మండల ఉపాధ్యక్షుని గా నల్లగొండ జిల్లా డిండి మండలం తవకలాపూర్ గ్రామానికి చెందిన ఎలిమినేటి వెన్నెల ఎన్నికైనట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తగా కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పనిచేస్తానని చెప్పుకొచ్చారు.ఈ ఎన్నికకు సహకరించిన దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధం గా డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లవెల్లి రా జేష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ దేవరకొండ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్ కు తవకలాపూర్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.యూత్ కాంగ్రెస్ లో రాష్ట్ర,జిల్లా,మండల స్థాయిలలో నూతనంగా ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.




# కుర్మ లకు ఎస్సీ,ఎస్టీ జాబితాలో చేర్చాలనీ పాద యాత్ర ప్రారంభం - కురుమ సంఘంనాయకులు నర్సింలు

కంగ్టి ప్రతినిధి జనసంద్రం న్యూస్ డిసెంబర్ 7కంగ్టి సంగారెడ్డి జిల్లాలోని నారాయణ ఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో శుక్రవారం నాడు స్థానిక బీరప్ప దేవాలయం నుంచి కర్ణాటక రాష్ట్రంలోని కుర్మా ఆరాధ్య దైవం అయిన మైలర్ మల్లన్న వరకు పాదయాత్ర ప్రారంభించారు ఈ సందర్భంగా నాయకులు నర్సింలు మాట్లాడుతూ కర్మలకు పక్క రాష్ట్రంలో ఎస్టీ జాబితాలో ఉన్నప్పటికీ తెలంగాణలో బి సి లో ఉన్నారు కాబట్టి కురుమ లు సంచార జీవులు గా ఉన్నారు కాబట్టి మనకు ప్రభుత్వ పరంగా ఎలాంటి ఉద్యోగాలు కానీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కానీ అందడం లేదు కావున రాష్ట్ర ప్రభుత్వం కురుమలను ఎస్సీ,లేక ఎస్టీ జాబితాలో చేర్చాలి అని డిమాండ్ చేశారు. లోండే నర్సింలు ఏస్.సంగ్రం విఠల్ పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.-జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 7

ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆటో యూనియన్ జన్నారం మండల ,పట్టణ అధ్యక్షులు సతీష్, మునీర్ డిమాండ్ చేశారు. హామీలను నెరవేర్చాలని కోర్టు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలో భాగంగా శనివారం ఉదయం జన్నారం పట్టణంలోని ఆటో డ్రైవర్లు ఆటోలను బందు చేశారు. ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామని సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. అన్ని హామీలను నెరవేర్చాలని ఆటో యూనియన్, నాయకులు , డ్రైవర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



# వెళ్ళి విరిసిన మత సామరస్యం.

**అయ్యప్ప భక్తులకు ముస్లిం సోదరుల అన్న వితరణ.**

**ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపిన పట్టణ అయ్యప్ప సేవాసమితి సభ్యులు.**

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: డిసెంబర్ 7:పట్టణంలోని ముస్లింసోదరులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. అయ్యప్ప మాలలు ధరించిన స్వాములకు అన్నవితరణ కార్యక్రమం జరిపారు శనివారం ముస్లిం మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ సాహిద్ అలీ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ మందిర ఆవరణలో అయ్యప్ప అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షాహిద్ మాట్లాడుతూ... ... .హిం దూ ముస్లింల మధ్య సోదర భావం తో కలిసిమెలిసి ఉండాలని అన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించుటకు కోసం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు అయ్యప్ప సేవా సమితి సభ్యులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ జనరల్ సెక్రెటరీ నవాబ్ ఖాన్, మైనార్టీ నాయకులు జమీర్, ఇలియాస్ ఖాన్, ముస్లిం యువకులు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం 08,డిసెంబర్,2024

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 7.
మాచర్ల పట్టణం లోని 6,7 వార్డుల(పీడబ్ల్యుడి కాలనీ) నందు గల జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ను డ్రగ్స్ కి అలవాటు కానివ్వవద్దని సూచించారు. అలాగే తల్లిదండ్రులు స్కూల్ కి వెళ్ళే తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు వారిని తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. అలాగే ఉపాధ్యాయులకు కూడా తమ స్కూల్ పిల్లల పట్ల శ్రద్ధ వహించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. 95% హాజరు నమోదు చేసిన ఆ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తన వంతు సాయంగా ఒక్కొక్కరికి ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు పారితోషికం ఇస్తానన్నారు. అలాగే విద్యార్థుల తల్లులకు ముగ్గులపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ ఆత్మీయ సమావేశం లో టీడిపి నాయకులు యెనుముల కేశవరెడ్డి, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, పట్టణ ఎస్ఐ సంధ్యారాణి, మాచర్ల నియోజక వర్గ ఎస్టీ అధ్యక్షులు బాణవత్ వజ్రం నాయక్, పాఠశాల ఛైర్మన్మాచర్లరాజు, వైస్ చైర్మన్ నాగలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

# నెహ్రూనగర్ ఆదర్శ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం





జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబరు 7.
పట్టణంలోని నెహ్రూనగర్ లోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది.
ఈ సమావేశంలో టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెరా దుర్గారావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు మరియుపలువురుఎన్డీయే కూటమి నేతలు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.
ఈసందర్భంగావిద్యార్థులుచేసినసాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. అలాగే విద్యార్థుల తల్లులకు ముగ్గులపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# సుబ్రహ్మణేశ్వరస్వామి షష్ఠి సందర్భంగా నల్లమిల్లి కృష్ణారెడ్డి , సుబ్బలక్ష్మి దంపతులు చేతులు మీదగా స్వాముల అన్నదానం



జనసముద్రం న్యూస్,బిక్కవోలు,డిసెంబర్:07
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 43వరోజు మాలధారణ చేసిన స్వాములుకి నల్లమిల్లి కృష్ణారెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు వారి కుమారుడు నల్లమిల్లి వెంకటరెడ్డి విజయలక్ష్మి దంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు, నల్లమిల్లి కృష్ణారెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు వారి కుమారుడు నల్లమిల్లి వెంకటరెడ్డి శ్రీమతి విజయలక్ష్మి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు..
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉందిఅని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.....

# జనసేన పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ & రాష్ట్ర ఏపీ టిట్కో డైరెక్టర్ మదనపల్లి కి చెందిన మై ఫోర్స్ మహేష్ జయరాం చిన్నారి



రాయచోటి - జనసముద్రం దినపత్రిక డిసెంబర్, 7
పిఎన్. ఉమేష్& సుస్మిత గారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించన అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు & జనసేన పార్టీ మండల అధ్యక్షుడు జయరాం చిన్నారి వీర లిమహిళా రెడ్డి రాణి ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడుప్రదీప్,కొండా,వీరేంద్ర,సంజీవ, నరసింహులు, గణేష్,అశోక్,వెంకటేష్,నరేష్,జనసైనికులు,వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 7:-
ప్రజా దర్బార్ కార్యక్రమంలో ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి పల్లెలోని తమ నివాసం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో కొంతమంది బడా నాయకులు పేదల భూములు తీసుకొని చాలా అన్యాయం చేశారని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పేదల భూములు తిరిగి వారికి ఇప్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.
ప్రజా దర్బార్ కార్యక్రమంలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలే వస్తున్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.
రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాలో భూ సమస్యలతో ఎవరు బాధపడకూడదని ఈ విషయాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు.

# మంచి విలువలతో కూడిన విద్యను అందించి భావిభారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి.

## ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. కలెక్టర్ వెల్లడి

జనసముద్రం న్యూస్,
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 7
ఏలూరు/పెదపాడు ,డిసెంబర్ 7:
చదువుతో పాటు సమాజంలో మంచి పౌరుడిగా నిలిపేందుకు విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు.
పెదపాడు మండలం వట్లూరులోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్
బాలికలగురుకులపాఠశాలలోశనివారంనిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమ్మేళనలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు చదువు నేర్పించడం ఒక బాధ్యత అయితే తల్లిదండ్రులుగా ఆ పిల్లల విద్య అభ్యాసన, వారిలో టాలెంట్ఇతరఅంశాలనుపరిశీలించితెలుసుకోవలసి నఅవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులను బాధ్యతకలిగినపౌరుడిగా తీర్చిదిద్దడంలో పాఠశాలపై ఎంతో బాధ్యతఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంతో పాటు దేశానికి అవసరమైన ఉత్తమ పౌరులను అందించే దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. గురుకుల



పాఠశాలలో విద్యాబోధన ఇతర కార్యక్రమాల నిర్వహణపై కలెక్టర్ ఈ సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఏవైనా సమస్యలు గానీ, ఇబ్బందులు ఉంటే విద్యార్థినుల తల్లిదండ్రులు నిర్భయంగా తెలియచేయవచ్చని అన్నారు.
ఈసందర్భంగాపెదపాడుమండలంపాతముప్పర్రుర కుచెందిన ధను అనే మహిళ మాట్లాడుతూ తమ పాప ఇక్కడ పదవ తరగతి చదువుతున్నదని, గురుకుల పాఠశాలలో తమపిల్లను ఇంటికన్నా మిన్నగా చదువు, ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. పుష్పలత అనే మహిళ మాట్లాడుతూ తమ పిల్లలను గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేర్పించానని, ప్రస్తుతం వారు 8వ తరగతికిచేరుకున్నారని, ఇక్కడ చదువు బాగా చెప్పటంతో పాటు వారి బాగోగులు కూడా ప్రిన్సిపల్ నుండి ఉపాధ్యాయులు వరకుఎంతో శ్రద్ధగా చూసుకుంటున్నారని అన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో 94 శాతం సాధించారని రానున్న కాలంలో ఇది నూరుశాతం చేరాలని ఆకాంక్షించారు. పిల్లలందరినీ చూడగానే ఎంతో సంతోషం కలిగిందని పెద్దఎత్తున తల్లిదండ్రులుహాజరు కావడం మంచి పరిణామమని అన్నారు. తొలుత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
అనంతరం పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతికకార్యక్రమాలుఅందరినీ ఆకట్టుకున్నాయి.
కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ డిఇవోవెంకటలక్ష్మమ్మ,ఎంఈఓ లు నరసింహమూర్తి, రమలు, కళాశాల ప్రిన్సిపల్ ఝాన్సీరాణి, తహసీల్దార్ జ్యోతికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ లో ఘనంగా మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం

## ముఖ్య అతిథిగా పాల్గొన మండల యువ నాయకుడు యనమల మదనమోహన్

లక్కిరెడ్డిపల్లిరిపోర్టర్, రాయచోటి నియోజకవర్గం,
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7
లక్కిరెడ్డిపల్లె మండలం స్థానిక ఏపీ మోడల్ పాఠశాలలో తల్లిదండ్రులు -ఉపాధ్యాయుల సమావేశం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే. శివశంకర్ రెడ్డి మరియు మోడల్ స్కూల్ చైర్మన్ మనీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చక్రి నాయక్ మాట్లాడుతూ పిల్లల సన్మార్గంలో పెంచడం గురువుల తర్వాత తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనది అని తెలిపారు.
పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు,మానవతీయ విలువలు పెంపొందించి మంచి పౌరులుగా తీర్చే బాధ్యత తల్లిదండ్రులది అన్నారు.మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెద్దపీట వేసిందని ప్రభుత్వ పాఠశాలను సైతం





కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఏర్పాటు చేసిందని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోని, కలలు సహకారం చేసుకోవాలని విద్యార్థులు ధరలవాట్లకు లోను కాకుండా, మంచి విద్యాబుద్ధులు అలవర్చుకొని ఉన్నత స్థానాలు చేరుకోవాలన్నారు. ఇంటిదగ్గర పిల్లలు ఏం చేస్తున్నారని తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి పిల్లలు ఏం చేస్తున్నారు, వారి ప్రవర్తన గమనిస్తూ,పిల్లలకు తగు సూచనలు సలహాలు ఇచ్చి మాదిక ద్రవ్యాలకు, ఆన్లైన్బెట్టింగ్లకు, మొదలగు దురలవాట్లకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులుదే అని అప్పుడే పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రెడ్డయ్య,సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రబాబు తో పాటు మండల అధికారులు, మోడల్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ యనమల మణి, కావలి ఆంజనేయులు, వివేకానందరెడ్డి,యనమలవిశ్వనాథ్ సిబ్బందితోపాటు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పడిపోయిన కరెంట్ ఫోల్ ప్రమాదం నుంచి తప్పించుకున్న వాకర్లు

జనసముద్రం న్యూస్, ద్వారకనగర్,
విశాఖపట్నం, డిసెంబర్7
ద్వారకానగర్ ప్రాంతం లోని డైమండ్ పార్క్ లో సాయంకాలం సమయం లో తుప్పు పట్టిన విద్యుత్ స్థంభం కూలిపోఇంది,ఎవరు ఎలాంటి ప్రమాదం ల బారిన పడలేదు,,కరెంట్ స్థంభం పడిపోవడం వలన పార్క్ లోని సందర్శకులు వకర్లు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు,ఒక మహిళ వాకర్ విద్యుత్ ఘత నికి గురయ్యింది,,ఇప్పుడు ఏదో దేవుడు దయవలన ఎవరు ఏలాంటి ప్రమాదాలకు గురి కలేదని లేక పోతే చాలా పెద్ద ప్రమాదమే జరిగేది అని ఇప్పటి కైన సంభదిత ప్రభుత్వ సిబ్బంది





తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాలను వెంటనే స్పందించితొలగించాలనితామంతా కోరుకుంటాన్నం ఆనిపార్క్వొచ్చే సందర్శకులు వాకర్లు కోరుతున్నారు, ,లేని పక్షంలో ఇలాంటి ప్రమాదంల బారిన ప్రజలు పడే అవకాశం వుంది అని చెబుతున్నారు,,

# ఘనంగా కొయ్యలగూడెం మండలంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్





జనసముద్రం న్యూస్,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్, డిసెంబర్ 07,
ఏలూరుజిల్లా,కొయ్యలగూడెంమండలం,కొయ్యలగూడెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగాపేరెంట్టీచర్మీటింగ్(MegaPTM)కొయ్యలగూడెం మండలం నందు 53 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలలో ఘనంగా నిర్వహించడం జరిగినదని మండల విద్యాశాఖాధికారి జె.సురేష్ బాబు తెలియజేసినారు. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థుల సమక్షంలో, వారి తల్లిదండ్రులతో తరగతి వారి సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల స్థితిగతులు, విద్యార్థుల విద్యా నైపుణ్యాల ప్రస్తుత స్థితి, పాఠశాల వసతుల మెరుగుదలకు మరియు విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఎటువంటి చర్యలు గైకొనవలెను వంటి వివిధ రకాలైన అంశాలపై ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు విస్తృతమైన చర్చ నిర్వహించి ఈ విద్యా సంవత్సరానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.
తల్లిదండ్రులనుసదరుసమావేశానికి ఆహ్వానించుటకు విద్యార్థులు తమ స్వహస్తాలతో అద్భుతమైన ఆహ్వాన పత్రికనుతయారుచేసి తల్లిదండ్రులకు అందజేయడం మరియు ఉత్సాహవంతులైన తల్లిదండ్రులలో ఒకరు కార్యక్రమం మొత్తానికి వ్యాఖ్యాతగా వ్యవహరించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. విద్యార్థుల బాల్యాన్ని చిదిమేస్తున్న డ్రగ్స్ కి నో చెప్పండి అనే ప్రతిజ్ఞను చేయడం, పాఠశాల తల్లిదండ్రులందరూ పాఠశాల అభివృద్ధికి, పాఠశాల విద్యార్థులైన తమ పిల్లలందరి అభ్యున్నతికి సహకరిస్తామనే ప్రతిజ్ఞ చేయడం తోపాటు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరంవిద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అతిధులు సహపంక్తి భోజన కార్యక్రమం ( డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం)లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మరియు డివిజన్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (DLDO) M. రాజు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి K. కిరణ్ కుమార్,లితాసిల్దార్ K. చెల్లన దొర,మండల విద్యాశాఖాధికారి-2Ch. వెంకటేశ్వరరావు, మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (CRP) లు లక్ష్మి, ప్రసన్న, రమణ,ధనలక్ష్మిమరియు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# మనసున్న మహారాజుకి, జన్మదిన వేడుకలు జరుపుకున్న.. "ఎన్నారై" ..!!

**- కువైట్ లో అంగరంగ వైభవంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరక్టర్... "అద్దేపల్లి ప్రతాప్ రాజు"... జన్మదిన వేడుకలు మరియు అభినందన సభ...!**

**- ముఖ్య అతిధిగా హాజరైన జనసేన పార్టీ అన్నమయ్య జిల్లా నాయకులు మరియు గల్ఫ్ కాపు సంఘం అధ్యక్షులు " జిలకర మురళి రాయల్"...!**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
డిసెంబర్ 7 జనసముద్రం న్యూస్

ఘనంగారాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు జన్మదిన వేడుకలు జరుపుకున్న కువైట్ ఎన్నారైలుఅన్నమయ్యజిల్లారాజంపేట నియోజకవర్గం లోనిరాజంపేట మండలపరిధిలో MG పురం గ్రామనివాసితెలుగుదేశంక్లస్టర్4 ఇంచార్జ్,సుండుపల్లి మండల ఇంచార్జ్ , రాజంపేట పార్లమెంట్ అధికారప్రతినిధి, రాష్ట్ర క్షత్రియ కార్పో రేషన్



డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు గారి జన్మదినం సందర్భంగా ప్రతాప్ రాజు గారి సోదరుడు అద్దేపల్లి రామ్మోహన్ రాజు (చిన్న రాజు ) ఆధ్వర్యంలో కువైట్ పర్వానియఅల్ ముల్ల ఎక్స్చేంజ్ ఎదురుగా భవనంలో క్షత్రియ సామాజిక వర్గం ,, కూటమి నాయకులు క్షత్రియ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ

తెలుగుదేశంపార్టీ అభివృద్ధి కృషి చేస్తూన్న అద్దేపల్లి ప్రతాప్ రాజుమరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ఇలాంటి జన్మదినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.... ఈ కార్యక్రమంలో అనేక మంది ఎన్నారైలు పాల్గొని ప్రతాప్ రాజు కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని అశేష జన్వాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిపిన సోదరుడు రామ్మోహన్ రాజుని( చిన్న) తెలుగుదేశం మరియు జనసేన అభిమానులు కార్యకర్తలు అభినందించడం జరిగినది..

# విజయవంతంగా మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం

జనసముద్రం న్యూస్,బిక్కవోలు,డిసెంబర్:07

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశము విజయవంతంగా నిర్వహించారు విద్యార్థుల తల్లిదండ్రులను సాధనంగా ఆహ్వానించి పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థులు యొక్క ప్రగతిని హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందజేసి విద్యార్థుల బాగోగులను తల్లిదండ్రులకు తెలియజేశారు

అనంతరం తల్లితండ్రులకు రంగోలి టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించి వారికి బహుమతులు అందజేశారుఅనంతరంపాఠశాలప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన పి ఎం సి చైర్మన్ పంపన వీర సూర్యనారాయణ సారధ్యంలో తల్లితండ్రుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి బిక్కవోలు మండల స్పెషల్ ఆఫీసర్ విజయ కుమారి మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా తల్లిదండ్రులకు





విద్యార్థుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు పాఠశాల సాధించిన విజయాలు కావలసిన సదుపాయాలు మొదలగు అన్ని విషయాలను చర్చించారు ఈ సందర్భంగాస్పెషల్ఆఫీసర్మాట్లాడుతూ

తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతతో వ్యవహరించి వారిబాగోగులనునడవడికనుచదువునుఎప్పటికప్పుడు చూస్తూ ఉండాలని పిల్లలు పక్క ద్రోవ పట్టకుండా సక్రమ మార్గంలో ఉండేలా వారిని ఎప్పటికప్పుడుచూసుకుంటూఉండాలనిఉపాధ్యాయులకు సహకారాన్ని అందిస్తే పిల్లల యొక్క బంగారు భవితకు బాటలు వేసిన వారు అవుతారని తెలిపారు ఈ సమావేశంలో లక్కీ డిప్ ద్వారా ప్రతి తరగతి నుండి లక్కీ పేరెంట్ ను నిర్ణయించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది ముగ్గుల పోటీల్లో మరియు టగ్ ఆఫ్ వార్ నందు విజేతలకు ముఖ్య అతిథుల ద్వారా బహుమతులు అందజేశారు అనంతరం విద్యార్థులు అతిథులు తల్లిదండ్రుల అందరూ కలిసి శుభదినభోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు పాఠశాల ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు జయ కృష్ణారెడ్డి పిడి ద్వారంపూడి యువ రాజారెడ్డి సూరిబాబు వెంకటరమణ అంజని కుమార్ శ్రీనివాసరెడ్డి తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభివృద్ధి కమిటీ సభ్యులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మండాది గ్రామంలో జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం,
డిసెంబర్ 7.

పిల్లల బంగారు భవిష్యత్తుకుకోసం.. బడివైపు ఒక అడుగు అనే కార్యక్రమం లో భాగంగా మండాదిలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నకు మాచర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ నఫీద్ భాష హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి విద్యార్థి చదువుకుని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని, అదేవిధంగా డ్రగ్స్ వద్దు బ్రో. నేటి యువత ప్రతి విద్యార్థి విద్యార్థులు అలాగే తల్లిదండ్రులు చెడు అలవాట్లకు బానిస కాకుండా చూడాలి. విద్య ద్వారానే సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆయన మాట్లాడారు. దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు పై ముందు శ్రద్ధ చూపాలి, అదేవిధంగా డాక్టర్





బి.ఆర్ అంబేద్కర్ ప్రతి వ్యక్తి చదువుకుంటే ఏ ఉద్యోగమైనా సాధించుకోవచ్చని, ఆటపాటలతో పాటు చదువుకి ముందు శ్రద్ధ చూపాలి. అదేవిధంగా ప్రతి తల్లిదండ్రులు ప్రతి విద్యార్థిని వాళ్ళ బంగారు భవిష్యత్తు కోసం ఎంతో కృషి చేయాలని అన్నారు. వెల్దుర్తి మండల టిడిపి సర్పంచ్ గుజ్జుల పాపిరెడ్డి మాట్లాడుతూ మండల జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి ఐఐటీకి సెలెక్ట్ అవ్వడం జరిగింది అదేవిధంగా ఆటలలో, చదువులో కూడా ముందుకు పోవాలని, ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని, అలాగే ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు స్కూలు కెళ్ళి బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి అని అన్నారు. అదేవిధంగా స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ నాగులు, వైస్ చైర్మన్ శ్రీ కన్య,స్కూల్హెచ్ఎం,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నాయకులు చెన్నారెడ్డి, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 5000 విరాళం అందించి విద్యార్థి తండ్రిని ఆదుకున్న విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం.లోకేష్ బాబు





కాశీనగరం అప్పారావు సర్కిల్
జనసముద్రంన్యూస్ డిసెంబర్ 07

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె02 ప్రభుత్వ పాఠశాల నందు జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నందు పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న కోవూరి ఉమామహేశ్వర్ తండ్రి కోవూరి కృష్ణయ్య అనారోగ్యంతో తిరుపతి ప్రముఖ రుయా ఆసుపత్రి నందు ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్న కోవూరు కృష్ణయ్య ఆరోగ్యం అనారోగ్యము నుండి ఆరోగ్యవంతుడిగా తిరిగి రావాలని ఐదవ తరగతి విద్యార్థి కోవూరు ఉమామహేశ్వర్ తండ్రి అనారోగ్యముతో పాఠశాలకు దూరమవుతున్న విషయాన్ని గ్రహించిన ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం లోకేష్ బాబు 2500 రూపాయలు నగదు మరో 2500 రూపాయలు ఫోన్పే ద్వారా కోవూరి పద్మావతికి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా అందించుటకు పేరెంట్స్ కమిటీ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరాజు , మరియొక ఉపాధ్యాయుడు వెంకటరమణారెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశమునకు మండల అధికారులు కు విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం లోకేష్ బాబు అందించారు వీరు గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల శాతం నమోదు కొరకు విద్యార్థుల విద్యాసామాగ్రి కొరకు విద్యార్థుల యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జి కొరకు ప్రతి సంవత్సరం 20000 రూపాయలు పాఠశాలకు విరాళంగా అందిస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్రాజు సహో ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో బహిరంగంగా తెలిపారు అందులో భాగంగా సమావేశంలో ఐదవ తరగతి విద్యార్థి కోవూరి ఉమామహేశ్వర్ తన తండ్రి అనారోగ్యం కారణంగా పాఠశాలకు దూరమవుతున్న విషయాన్ని గుర్తించిన విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం లోకేష్ బాబు 5000 రూపాయలను విరాళం ప్రకటించి 2500 నగదు రూపంలోనూ 2500 ఫోన్పే రూపంలోనూ ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో గ్రామ పెద్దల సమక్షంలో సమావేశ అధికారుల సమక్షంలో ప్రధాన ఉపాధ్యాయులకు మరియు సహా ఉపాధ్యాయులు కు విద్యార్థి తండ్రి ఆరోగ్యం కొరకు పాఠశాల తరపున అందించాలని ప్రత్యేకంగా తెలిపి విరాళాలని బహిరంగంగా అందించారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి... ఘన స్వాగతం !



కడప, అన్నమయ్య -జనసముద్రం న్యూస్ డిసెంబరు,7 :

జిల్లాలో ఒక్క రోజు పర్యటనలో భాగంగా శనివారం రోజు కడప లోని మున్సిపల్ కార్పోరేషన్ హై స్కూల్ (మెయిన్) నందు మెగా పేరెంట్స్ - టీచర్స్ మీట్ కార్యక్రమాలలో పాల్గొనేందుకు బేగంపేట విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయం కు ఉదయం 11.00 గంటలకు చేరుకున్న గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది.

కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పీఆర్ కమిషనర్ కృష్ణ తేజ, ఇంఛార్జి ఎస్పీ విద్యాసాగర్, పి ఎస్ టు డిప్యూటి సి యం మధుసూదన్, కడప ఆర్డీ ఓ జాన్ ఇర్వీన్, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీ వైస్ ఛైర్మన్ జకీయా ఖానం, సికె దీన్నె తహసీల్దార్ నాగేశ్వర రావు ఇతర అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించి మెగా పేరెంట్స్ - టీచర్స్ మీట్ కార్యక్రమాలలో పాల్గొనేందుకు మున్సిపల్ కార్పోరేషన్ హై స్కూల్ (మెయిన్)కు ఉదయం

# హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశ కార్యక్రమం



రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రంన్యూస్ డిసెంబర్ 7

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం చిట్లూరు గ్రామం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశ కార్యక్రమం ఘనంగా జరిగినది ఈ కార్యక్రమంలో మండలం తెలుగుదేశం యువ నాయకులు గాలివీటి సురేంద్ర కుమార్ రెడ్డి . నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ నందు పిల్లలకు చదువు ఎలా ఉంది పిల్లలు పట్ల ఉపాధ్యాయులు ప్రవర్తన ఎలా ఉంది తల్లిదండ్రులకు తెలియజేశారు తల్లిదండ్రులు పిల్లలను ఇంటివద్ద చదువు ఎలా ఉన్నది స్కూల్ నందు టీచర్స్ ఎలా చదువు చెబుతున్నారు గమనించాలని తల్లిదండ్రులు పిల్లలను మంచి ప్రవర్తనలో పెంచాలని తల్లిదండ్రులు తమ పిల్లలు స్కూల్ కి వెళ్లి ఇంటికి వచ్చిన తర్వాత పిల్లలు పట్ల జాగ్రత్త వహించాలని పిల్లలకు మంచి ప్రవర్తన లో నడిపించాలని ఆయన కోరారు అలాగే ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు గెలుపొందిన వారికి ప్రైజులు ఇవ్వడం జరిగిందిమాజీ సర్పంచ్ వెంకటరమణ మరియు బాలిపోగు వెంకటరమణ

స్కూల్ కమిటీ చైర్మన్. బాలిపోగు గంగాదేవి వైస్ చైర్మన్ పోశాల కవిత హెడ్మాస్టర్ పార్వతమ్మ ఉపాధ్యాయులు

ఉష, నరసింహులు మరియు పిల్లలలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# GMR కాలనీ లో ఘనంగా పేరెంట్స్ మీటింగ్

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్, రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7

మద్దిరేవుల గ్రామం GMR కాలనీ లో 7 వ తేదీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మరియు తల్లితండ్రులు సమావేశం జరిగింది ఆట,పాట,పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సిరి బాబు రజనీష్ వేణు పేరెంట్స్ కమిటీ సభ్యులు తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు



# 24, 25 వార్డుల లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





జనసముద్ర న్యూస్, మాచర్ల డిసెంబర్ 7.

మాచర్ల పట్టణం లోని 24,25 వార్డు నందు సోమిరెడ్డి బజారు లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో

మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,పాఠశాల చైర్మన్ తుమ్మల రాజ్యలక్ష్మీ , వైస్ చైర్మన్ రెబ్బలపల్లి మల్లిఖార్జున, 53వ బూత్ ఇంచార్జి దొడ్డా చంద్ర శేఖర్, మాచర్ల నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు కొమ్మటి వీరేశ్వరావు పాల్గొని పాఠశాల ఉపాధ్యాయులు తో కలసి తల్లితండ్రులతో విద్యార్థులగురించి పలు అంశాలు చర్చించి, విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకం కి అవసరం అయినటువంటి భోజనం ప్లేట్స్ అందజేయటం జరిగింది.

# అకేపాటి తిరుమల మహాపాదయాత్ర కు ఘన స్వాగతం పలికిన గుంతకల్ డి ఆర్ యు సి సి సభ్యులు.. "తల్లెం భరత్ కుమార్ రెడ్డి"..!

అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ డిసెంబర్ 7
జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు నందు 2వ రోజు వైసీపీ జిల్లా అధ్యక్షులు, శాసన సభ్యులు అకేపాటి చేపట్టిన తిరుమల మహాపాదయాత్రకు మంగంపేట వద్ద గుంతకలు డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి,ఘన స్వాగతంతో స్వాగతించి జేజేల పలికి పూల బాటపై నడిపించడం జరిగినది..



# రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్విని చేసుకోండి : యాగంటి



జనసముద్రంన్యూస్, డిసెంబర్ 7,
పల్నాడుజిల్లా, మాచర్ల.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జనవరి 8 వరకు గ్రామాల్లో నిర్వహించిన సదస్సులను ప్రజలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దీర్ఘకాలంగా భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ నివేదికల ద్వారా చక్కటి పరిష్కారం లభిస్తుందని మల్లిఖార్జున రావు అన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఘనంగా మెగా పేరెంట్స్ సమావేశం





జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
జీలుగుమిల్లి మండలం లోని ములగలంపల్లి గ్రామం లో శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న మెగా పేరెంట్ మీటింగ్ అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశం కోసం అనేక మంది తల్లితండ్రులు హాజరై వారి పిల్లలు ఎలా చదువుతున్నారో తెలుసు కోవటం జరిగింది. తదనంతరం విద్యార్థుల ప్రగతి గురించి పాఠశాలయొక్క అభివృద్ధి గురించి ప్రధానోపాధ్యాయులు యం.రమేష్ బాబు వివరించటం జరిగింది, అలాగే పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు ఈడ సౌజన్య,సహా అధ్యక్షులు బండారు రమేష్, యాజమాన్య కమిటీ సభ్యులు తల్లితండ్రులు పాల్గొనడం జరిగినది సమావేశం అనంతరం వచ్చిన తల్లిదండ్రులకు విందు ఏర్పాటు చేయడం జరిగింది.

# షార్ట్ ఫిలిం స్పెషల్ జ్యూరీ డైరెక్టర్ అవార్డు అందుకున్న రఘువర్మ




వెల్దండ,డిసెంబర్,08(జనసముద్రం న్యూస్)
వెల్దండ మండల పరిధిలోని చెదురు వెల్లి గ్రామానికి చెందిన బెంచి అంజయ్య కుమారుడు రఘువర్మ షార్ట్ ఫిలిం డైరెక్టర్ గా పనిచేస్తున్నాడు. రఘువర్మ డైరెక్ట్ చేసిన మధురకలహం షార్ట్ ఫిలిం కి అవార్డు రావడం జరిగింది.ఈ అవా ర్డును హీరోలు యశ్వంత్ సుమంత్ కరణం క్రియేషన్స్ ఓనర్ రాఘవేంద్ర చేతుల మీదుగా రఘు వర్మ అందుకున్నారు.షార్ట్ ఫిలిం డైరె క్టర్ గా అవార్డు అందుకున్న రఘువర్మను గ్రామస్తులు మండల వాసులు అభినందించారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం



జనసముద్రం న్యూస్ డిసెంబర్ 07 ( పామిడి )
గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్. ఆదేశాల మేరకు ఐదవ వార్డ్ స్కూల్ నందు ఉపాధ్యాయుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఐదో వార్డ్ స్కూల్ లో జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి శ్రీ బొల్లు శ్రీనివాస రెడ్డి, మాజీ కౌన్సిలర్ తేల్బాషా,స్కూల్ చైర్మన్ ఆంజనేయులు,
ఈ సందర్భంగా బొల్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులుసక్రమమైనపద్ధతిలోచదువుకొనిఉపాధ్యాయుల కు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడానికి తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ద చూపి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని తల్లితండ్రులకు సూచించారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గురుస్వామి, ఐటీడీపి ఎర్రగుడి జిలాన్ బాషా, టీడీపి నాయకుడు బెలుగాం సెక్షా వలి, మన్సుర్, కరీముల్లా మరియు ఐదవ వార్డు ఉపాధ్యాయులు మరియు పిల్లల తల్లితండ్రులు హాజరయ్యారు.

# పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం




జనసముద్రం న్యూస్ డిసెంబర్ 07 ( పామిడి రూరల్ )
గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్. ఆదేశాల మేరకు పొగరురు గ్రామం లో మండల కన్వీనర్ ముసల్ రెడ్డి ఉపాధ్యాయుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రాథమిక పాఠశాల నందు లో జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముసల్ రెడ్డి ,స్కూల్ చైర్మన్ ,ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన పద్ధతిలో చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడానికి తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ద చూపి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని తల్లితండ్రులకు సూచించారు,
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు పిల్లల తల్లితండ్రులు హాజరయ్యారు.

# పెళ్లికూతురు ఆభరణాలు చోరి, మూడు గంటల్లోనే చోరీ కేసు ఛేదింపు –శభాష్ పామిడి పోలీస్ అన్న, అంటున్న బాధితులు



జనసముద్రం న్యూస్ డిసెంబర్ ( పామిడి )
స్థానిక పామిడి పట్టణం కొండూరు రోడ్డులో కోగటం ఫంక్షన్ హాల్ లో పెళ్లికూతురు ఆభరణాలు చోరీ కేసును పామిడి పోలీసు వారు కేవలం మూడు గంటల్లోనే ఛేదించి, చోరీకి గురైన సొమ్మును ముద్దాయి నుండి రికవరీ చేయడం జరిగింది.
పామిడి మండలం, రామరాజుపల్లి గ్రామస్తుడు అయిన ముసలిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి, వయస్సు: 54 సం,S/O లేట్ ఎం . నారాయణ రెడ్డి, కూతురు వివాహం పామిడి టౌన్ లోని కోగటం కళ్యాణ మంటపం లో గురువారము, శుక్రవారం జరిగినది. వివాహ సమయం లో పెళ్లి కూతురు కి సంబందించిన సుమారు 38 తులాలు బరువు ఉన్న రెండు బంగారు వడ్డానములను కళ్యాణమండపం లోని పెళ్లి కూతురు గది నందు పెట్టి ఉండగా 5.వ తేదీ రాత్రి సమయం లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రెండు వడ్డానములను దొంగలించడం జరిగినది. పై విషయం పైన ఈ కేసులో ఫిర్యాది దారుడు మరియు పెళ్లికూతురి తండ్రి అయిన ముసలిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి యొక్క ఫిర్యాదు మేరకు పామిడి సీఐ వి . యుగంధర్ కేసు నమోదు చేసి తన సిబ్బందితో పాటు దొంగతనం జరిగిన స్థలమును పరిశీలించి అక్కడ ఉన్న వ్యక్తులను విచారించి, పెళ్లి కూతురుకి మేకప్ వెయ్యటానికి వచ్చిన బ్యూటీషియన్ పామిడి బైపాస్ స్పీడ్ బ్రేకర్ల వద్ద అనుమానాస్పదం గా తిరుగుతూ ఉండగా సీఐ,ఆమె మీద అనుమానం తో ఆమెను విచారించగా రెండు వడ్డానములను దొంగతనం చేసినట్టు ఒప్పుకొన్నది. సీఐ, ఆమె వద్ద నుండి ఈ కేసులో దొంగలించబడిన రెండు వడ్డానములను రికవరీ చేయడం జరిగినది.

# బలభద్రపురం శ్రీ అయ్యప్పస్వామి వారి ఆరవణ ప్రసాదం భక్తులకి పంపిణీ



జనసముద్రం న్యూస్:బిక్కవోలు,డిసెంబర్:07
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా నెలరోజులు తమ గోత్రనామాలు తో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయచైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ కార్తీకమాసం నెల రోజులు గోత్రనామాలు తో పూజలు చేయించుకున్న భక్తులు అందరికి ఇంటికి పంపించి అందించడం జరిగింది.. అలాగే మిగితా భక్తులు అందరికి ఈ ప్రసాదం అందివ్వాలి అనే ఉదేశ్యం తో మరి కొన్ని డబ్బాలు తయారుచేయించి ఆలయం ఉంచడం జరిగింది. దాని ధర 30 రూపాయలు తీసుకుని భక్తులుకి అందిఇవ్వడం జరుగుతుంది అని అలాగే ఈ ప్రసాదం స్వయంగా తయారుచేసిన ఆకుల వెంకటనారాయణ మూర్తి(కాపుల బుజ్జి) వారి శ్రీమతి లక్ష్మీదుర్గా కి ధన్యవాదాలు తెలియజేసారు....

# ఒకటో వార్డు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్





జనసముద్రం న్యూస్, మాచర్ల డిసెంబర్ 7.
మాచర్ల పట్టణం లోని 1 వార్డు నందు గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, మాచర్ల పట్టణ టీడీపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,
మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహరావు, మాచర్ల నియోజక వర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ వజ్రం నాయక్, పాఠశాల ఛైర్మన్ ఉప్పుతోళ్ళ మల్లీశ్వరి, వైస్ చైర్మన్ మాచర్ల భారతి, 77వ బూత్ ఇన్చార్జ్ రమేష్ ఉపాధ్యాయులుతో కలసి తల్లితండ్రులతో విద్యార్థుల గురించి పలు అంశాలు చర్చించి విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయటం జరిగింది.

# దేవగుడి సినిమా షూటింగ్ ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాప్రా రెడ్డి



రాయచోటి, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7:–
రాయచోటి పట్టణంలోని చిత్తూరు బైపాస్ రోడ్డు పంజాబీ డాబా నందు దేవగుడి సినిమా షూటింగును శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... దేవగుడి సినిమా చిత్రీకరణ అత్యంత ఘనంగా పూర్తి చేసుకుని సినిమా విజయవంతంగా ప్రేక్షకుల ముందుకు రావాలన్నారు.
ఈ సినిమాలో హీరో అభినవ్, హీరోయిన్ అనుశ్రీ ల కాంబినేషన్ చూపరులను ఆకట్టుకునే విధంగా ఉందని సినిమా షూటింగ్ లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత ఘనంగా చిత్రీకరణ పూర్తికావాలని మంత్రివర్యులు కోరారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల -ఆత్మీయ సమావేశం

**- ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు జడ్పిటిసి రత్నమ్మ మరియు త్రివేణి & వర్షిని యాజమాన్యం**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్
డిసెంబర్ 7 జనసముద్రం న్యూస్
అన్నమయ్యజిల్లారైల్వేకోడూరునియోజకవర్గంలోని కోడూరుమండలంఅనంతరాజుపేట పంచాయితీ యస్ టి బాలికల మినీ గురుకులం నందు తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. పిల్లల చదువులు, వారి యొక్కమానసికఅభివృద్ధికిపిల్లలు,ఉపాధ్యాయులు, తల్లి దండ్రుల సమావేశం ద్వారా వారియొక్క భవిష్యత్తు ఎలా తీర్చి దిద్దాలిఅనేఉద్దేశంతోఈ సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో హెచ్ యమ్ మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్టీలు పదోవ తరగతి తరువాత చాలా మంది స్కూల్ మానేస్తున్నారు.అలా కాకుండా పై చదువులు చదవడం ద్వారా మీకు ఉండే రిజర్వేషన్ పూర్తిగా ఉపయోగించుకుని మంచి మంచి ఉద్యోగాలు సాధించాలని,మేమేమి తక్కువ కాదని భావితరాలకి బాటలు వెయ్యాలి అని, గొప్ప గొప్ప స్థానాలకి వెళ్ళాలి అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు,త్రివేణి కంపెనీ జ్ఞానేశ్వర్ రావు, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ల్నాడు జిల్లాకు రెండు కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కృషిచేసిన ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు కు ధన్యవాదాలు

**- మీడియా సమావేశంలో జనసేన మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా. రామాంజనేయులు**



జనసముద్రం న్యూస్, డిసెంబర్ 7,
మాచర్ల నియోజకవర్గం.
ఎన్డిఏ ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం హర్షయమని మాచర్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బుసా. రామాంజనేయులు అన్నారు. శనివారం సాయంత్రం అయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వ పార్లమెంట్ నేత, నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు నాయకత్వంలో ఏపి రాష్టంలో ఎనిమిది కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు ఆమోదం లభించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలోని మాచర్ల నియోజకవర్గం తాళ్లపల్లి, నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల లో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృష్ణదేవరాయలుకు జనసేన పార్టీ తరపున మరియు పల్నాడు జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అయన అన్నారు. అదే విధంగా పల్నాడు ప్రాంత అభివృద్ధికి ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు ఎంతగానో పాటుపడుతున్నారని అయన కృషితోనే కొండమోడు పేరేచర్ల రహదారి నూతన రోడ్డు నిర్మాణానికి ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసిందని అయన అన్నారు. పల్నాడు జిల్లాలో ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల పల్నాడు ప్రజలను అయనను అభినందిస్తున్నారని ఈ సందర్భంగా అయన అన్నారు.

# శ్రీశైలం ఉన్నత ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ మీటింగ్ విజయవంతంగా జరిగింది



జనసముద్రం న్యూస్ డిసెంబర్–7( నంద్యాల జిల్లా( శ్రీశైలం శ్రీశైల పుణ్యక్షేత్రమైనటువంటి దేవస్థానం పరిధిలో ఉన్న వంటి ఉన్నత ప్రాథమిక పాఠశాలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్కూల్లో ఉన్నంతవరకే మా బాధ్యత స్కూల్ అయిపోయిన తర్వాత పిల్లలు ఎక్కడికెళ్తున్నారో ఏమి చేస్తున్నారు పూర్తి బాధ్యత తల్లితండ్రులదే పిల్లలు స్కూల్లో ఎలా చదువుతున్నారు స్కూల్లో ఉన్నారో లేదో మీరు వారానికి రెండు సార్లైనా వచ్చి మమ్మల్ని సంప్రదించాలి స్కూల్ అయిపోయిన తర్వాత పిల్లలు ఇంటికి వచ్చాక మొబైల్ ఫోన్ ఇచ్చి చెడగొట్టకండి వాళ్లు స్కూల్లో ఏమి నేర్చుకున్నారు ఫస్ట్ మీరు వాళ్ళని విచారించండి ఒక గంట సమయం అయినా మీ పనులు పక్కన పెట్టి వాళ్లకి విద్య నేర్పించండి మంచి మాటలు చెప్పండి అంటూ ఉన్నత ఆధునిక పాఠశాల ప్రిన్సిపాల్ గారు తెలియజేశారు

# మండల పరిషత్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా పేరెంట్స్–టీచర్ మీటింగ్



జనసముద్రం న్యూస్, డిసెంబర్ 7 , వెల్దుర్తి.
మండలంలోని గుండ్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల మెగా సమావేశం జరిగింది ఈ సమావేశంలో టిడిపి నాయకులు తోట వీరాంజనేయులు, పలువురు ఎన్ డి ఏ కూటమి నేతలు పాల్గొని అక్కడి విద్యార్థుల సమస్యలను మరియు పాఠశాల, వసతి గృహాలను పరిశీలించడం జరిగింది. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, ముగ్గురు పోటీలలో గెలుపొందిన తల్లులకు బహుమతులు అందజేశారు.
ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మండల పరిషత్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా పేరెంట్స్–టీచర్ మీటింగ్



జనసముద్రం న్యూస్, డిసెంబర్ 7 , వెల్దుర్తి.
మండలంలోని గుండ్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల మెగా సమావేశం జరిగింది ఈ సమావేశంలో టిడిపి నాయకులు తోట వీరాంజనేయులు, పలువురు ఎన్ డి ఏ కూటమి నేతలు పాల్గొని అక్కడి విద్యార్థుల సమస్యలను మరియు పాఠశాల, వసతి గృహాలను పరిశీలించడం జరిగింది. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, ముగ్గురు పోటీలలో గెలుపొందిన తల్లులకు బహుమతులు అందజేశారు.
ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్– టీచర్స్ మీట్ పొట్లూరు గ్రామం జడ్పీహెచ్ స్కూల్ నందు పాల్గొన్న ఏపీ చీఫ్ విప్ జీవి





జనసముద్రం న్యూస్, వినుకొండ, డిసెంబర్ 7, పల్నాడు జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్–టీచర్స్ మీట్ ర వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండలం పొట్లూరు గ్రామం జడ్పీహెచ్ స్కూల్ నందు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఏపీ అసెంబ్లీ చీఫ్ విప్ శ్రీ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ప్రగతి నివేదిక పరిశీలించి తల్లిదండ్రులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# పాకెట్ క్యాలెండర్స్ పంపిణీ

జనసముద్రం న్యూస్,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్, డిసెంబర్ 07, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవ కార్యక్రమాలు మండల కేంద్రము వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు.
ప్రఖ్యాతిగాంచినబయ్యనగూడెంలోని సుబ్రమణ్యేశ్వర స్వామిఆలయంవద్ద మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు హాజరయ్యారు.
ఈ సందర్భంగా కొయ్యలగూడెం వాసవి గ్రాఫిక్స్ అధినేత సొలస సుధాకర్ సౌజన్యంతో సమకూర్చిన స్వామివారి మూడువేల పాకెట్ క్యాలెండర్స్ ను ఆయన భక్తులకు పంపిణీ చేశారు. అదేవిధంగా కొయ్యలగూడెం లోని తాడేపల్లిగూడెం రోడ్డులో ఉన్న సుబ్రమణ్య స్వామి ఆలయానికి సైతం సుధాకర్





పాకెట్ క్యాలెండర్ ను భక్తులకు ఉచితంగా అందజేయడానికి పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ను ఈసందర్భంగా అభినందించారు. ముందుగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు కొత్తలంక సత్యప్రసాద్ఆధ్వర్యంలోప్రత్యేకపూజలునిర్వహించారు. రాజవరం కన్నాపురం, దిప్ప కాయలపాడు, మంగపతి దేవి పేట, బోడిగూడెం, నరసన్న పాలెం తో సహా మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలోషష్టిమహోత్సవాలుఘనంగానిర్వహించారు. ధర్మకర్త బాలం దత్తుడు, వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, ఉపసర్పంచ్ కోరుకొండ లలిత,మాజీ సొసైటీ అధ్యక్షుడు కంభంపాటీ బుజ్జిబాబు, బాలం వెంకటరామయ్య, మందపాటి రామకృష్ణ, తోట జయ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి పట్టణంలో హిందూ ముస్లింలు సోదర భావంతో మెలగాలి






**- రాయచోటి పట్టణం ప్రశాంతంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి**
**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**
**- పట్టణంలో గొడవలు జరిగితే కఠిన చర్యలు**
**జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

రాయచోటి, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7:- రాయచోటి పట్టణంలో హిందూ ముస్లింలు సోదర భావంతో మెలిగి ఎటువంటి గొడవలకు చోటు ఇవ్వరాదని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
శనివారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...రాయచోటి పట్టణంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న గొడవలను దృష్టిలో ఉంచుకొని హిందూ ముస్లిం సోదరులతో పీస్ కమిటీసమావేశంఏర్పాటుచేయడం జరిగిందన్నారు.
ఈ సమావేశంలో హిందూ ముస్లింలు ఒకరికొకరు సోదర భావంతో మెలగాలని ఎటువంటి కండిషన్లు లేకుండానిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు.
ప్రస్తుత సమాజ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజులలో ఎవరికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు జిల్లా అధికార యంత్రాంగం తరపున గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
ఇందుకు సంబంధించి నాలుగైదు రోజుల తర్వాత రెండు వర్గాల మత పెద్దలను పిలిపించి మరొక పీస్ కమిటీసమావేశంఏర్పాటుచేయడంజరుగుతుందన్నారు.
ఈ పీస్ కమిటీ సమావేశంలో ఇకనుంచి పట్టణంలో ఎటువంటి గొడవలకు తాగు లేకుండాశాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు.
జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.... రాయచోటి పట్టణంలో ఎటువంటి గొడవలు జరిగిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పట్టణంలో కొంతమంది ఆకతాయిలు గొడవలు సృష్టిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
గత మూడు రోజుల నుంచి జరుగుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాత్రి 10:30 గంటల తర్వాత అత్యవసర పరిస్థితులలో తప్ప అనవసరంగా ఎవరు బయట తిరగకూడదన్నారు. రాయచోటి పట్టణం ప్రశాంత వాతావరణంలో ఉండేందుకు సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘాపెట్టడంజరిగిందన్నారు. పట్టణంలో ఎటువంటి చిన్నసమస్యలుకూడా తలెత్తకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీవో శ్రీనివాస్, తహసిల్దార్ పుల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా తల్లిదండ్రులు, మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

## నేటి బాలలే రేపటి పౌరులగా ఎదిగే ప్రదేశం విద్యాలయం.

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 07 ( పామిడి )
స్థానిక పామిడి పట్టణంలోని ఆదర్శ పాఠశాల లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థుల సమగ్ర ప్రగతి 1,2, నివేదికలను తల్లిదండ్రులకు అందించి తల్లిదండ్రుల చేత సభలో విద్యార్థుల అభివృద్ధిని గురించి మాట్లాడించడం, ఉపాధ్యాయులతో విద్యార్థుల విద్యాభివృద్ధి గురించి చర్చించడం అలాగే విద్యార్థుల తల్లిదండ్రులలో మహిళలకు ముగ్గుల పోటీలు పురుషులకు బెలూన్ పోటీలను నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు, హాజరు శాతం అధికంగా ఉన్న విద్యార్థులకు బహుమతులు అందించడం అలాగే తల్లిదండ్రులకు కూడా మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అరుణ




తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు మొహియుద్దీన్, తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాస్ రెడ్డి, ఇతర సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# నల్లగుట్ట పల్లె ప్రాథమిక పాఠశాల నందు మెగా పేరెంట్స్ డే కార్యక్రమం



రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసంద్ర న్యూస్ డిసెంబర్ 7
రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం హరిజనవాడ ప్రాథమిక పాఠశాల నందు మెగా పేరెంట్స్ డే జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి గారు మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు అన్న పేరుతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి ఆత్మీయ సమావేశం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఎడ్యుకేట్, ఎంగేజ్, ఎం పవర్ లక్ష్యాలతో పాఠశాలలు బలోపేతం విద్యార్థి వికాసం విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం నారా లోకేష్ ఒక ఛాలెంజ్ గా తీసుకున్నారని ఆయన అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల నడ వడికపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి ఉంచి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన సూచించారు. నల్లగుట్టపల్లి గ్రామంలో పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే మన రాష్ట్ర మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి గారి దృష్టి కి తీసుకోని పోయి పరిష్కారం చూపుతానని ఆయన విద్యార్థులకుతల్లిదండ్రులకుఉపాధ్యాయులకుతెలియజేశారు.
అలాగే కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ పులగలమారి మమత, వైస్ చైర్మన్ అగ్రహారం లక్ష్మీదేవి, హెడ్మాస్టర్ మల్ రెడ్డి మరియు గంగాధర్,టీడీపీ నాయకులు వెంకట సుబ్బయ్యలక్షుమయ్య మరియు పిల్లల తల్లిదండ్రులు, గ్రామప్రజలు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గుండ్లపాడు పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

## హాజరైన కీ.శే.తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులు





జనసముద్రం న్యూస్, డిసెంబర్ 7.
తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పలనాడు జిల్లా వెల్దుర్తి మండలం లోని గుండ్లపాడు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి టిడిపి నాయకుడు కీర్తిశేషులు తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఇలాంటి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల్ని సెల్ ఫోన్ లకు, టీవీలకు దూరంగా ఉంచాలన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులు కావున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలన్నారు. వారు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండాతల్లిదండ్రులు ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని కోరారు. ఇలాంటి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసినందుకు గాను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వీరాంజినేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆత్మీయ సమావేశంలో ముద్దయ్య అలియాస్ వెంకటేశ్వర్లు, జవ్విశెట్టి సైదులు, మధు, ఎర్రంశెట్టి మార్కొండయ్య , కొండలు మరియు పలువురు ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్యన్ వేదాంత్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్న

## మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్, డిసెంబర్ 7
ఎర్రగుడి గ్రామంలో మాజీ ఏపీ ఐసీసీ చైర్మన్ తోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారి మనవడు ఆర్యన్ వేదాంత రెడ్డి మొదటి జన్మదిన వేడుకలో మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు పాల్గొన్నారు. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు ఆర్యన్ వేదాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి తో పాటు మండల యువ నాయకుడు యనుముల మధున మోహన్, కావాలి, ఆంజనేయులు, వివేకానంద రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులుపాల్గొన్నారు.

# మండల పరిషత్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 7 , వెల్దుర్తి.
మండలంలోని గుండ్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల మెగా సమావేశం జరిగింది ఈ సమావేశంలో టిడిపి నాయకులు తోట వీరాంజనేయులు, పలువురు ఎన్ డి ఏ కూటమి నేతలు పాల్గొని అక్కడి విద్యార్థుల సమస్యలను మరియు పాఠశాల, వసతి గృహాలను పరిశీలించడం జరిగింది. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, ముగ్గురు పోటీలలో గెలుపొందిన తల్లులకు బహుమతులు అందజేశారు.
ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,



ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram